

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

No: KNL/3`78(D)/2026`2028


నంద్యాల లో వైద్య విద్యా సదస్సు.



Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 177 పేజీలు - 08 వెల - 05/-

గురువారం 25-06-2026

# రతనాల సీమలో సువర్ణ అధ్యాయం!

**దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం చంద్రబాబు**

- జొన్నగిరి ఇకపై 'స్వర్ణగిరి'.. మోడల్ విలేజ్‌గా దత్తత
- రాయలసీమను మళ్లీ రతనాల సీమగా మారుస్తాం
- ఏపీ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు.. ఖనిజాల 'రత్నగర్భ'

**తొలిసారిగా స్థానిక జ్యూయలరీ సంస్థలకు జొన్నగిరి బంగారం పంపిణీ చేసిన ముఖ్యమంత్రి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

రాష్ట్ర చరిత్రలో సరికొత్త సువర్ణ అధ్యాయం లిఖించబడింది. వందల సంవత్సరాల క్రితం బంగారం, నవరత్నాలకు నిలయమైన రాయలసీమ గడ్డపై మళ్లీ స్వర్ణ యుగం ప్రారంభమైంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో రూ.405 కోట్ల భారీ పెట్టుబడితో నిర్మించిన, దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ రంగ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా ప్రారంభించారు. ప్రాజెక్ట్ విస్తరణ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. మైనింగ్ ప్రాజెక్టులో భారీ వాహనాలు నడిపేలా స్థానిక మహిళలు, యువతకు శిక్షణ ఇచ్చే సిమ్యులేటర్ కేంద్రాన్ని సందర్శించిన సీఎం, ఖనిజంతో కూడిన మట్టిని తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో స్థానిక ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. జొన్నగిరి కాదు.. ఇది 'స్వర్ణగిరి'! సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, "రాయలసీమ అంటేనే రతనాల సీమ. శ్రీకృష్ణదేవరాయల కాలంలో ఇక్కడ



రత్నాలు రాశులుగా పోసి అమ్మేవారు. ప్రపంచ ప్రసిద్ధ కోహినూర్ వజ్రాన్ని అందించిన ఘనత మనదే. నాటి అశోకుడి నాలుగు రాజధానుల్లో ఒకటైన 'సువర్ణగిరి' నేటి జొన్నగిరి. ఇక్కడి ఎర్రగుడి శాసనాలే దీనికి సాక్ష్యం. అందుకే, నిన్నటి వరకు జొన్నగిరిగా ఉన్న ఈ ప్రాంతం పేరును ఇకపై లి'స్వర్ణగిరి'లిగా మారుస్తున్నాం. ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని 'స్వర్ణగిరి మోడల్ విలేజ్'గా అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం" అని ప్రకటించారు.

## 'హాయ్'.. 'హార్ట్'తో ఆకట్టుకున్న సీఎం విజయ్

*తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఒక అధికారిక కార్యక్రమాన్ని తనదైన శైలిలో ఎంతో ఉత్సాహంగా, చిరస్మరణీయంగా మార్చారు. బుధవారం చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో 'ట్యాంజెడ్‌కో' (విద్యుత్ బోర్డు)కు కొత్తగా ఎంపికైన వారికి ఆయన నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొందరు ఉద్యోగులు కోరిన సరదా విన్నపాలను ఆయన మన్నించి అక్కడి వారందరినీ ఆకట్టుకున్నారు. తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా రాష్ట్ర విద్యుత్ శాఖకు ఎంపికైన వారికి ముఖ్యమంత్రి విజయ్ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ క్రమంలో ఒక నూతన ఉద్యోగి తన కుటుంబ సభ్యులకు 'హాయ్' చెప్పాలని కోరగా, విజయ్ చిరునవ్వుతూ కెమెరా వైపు చూసి అభివాదం చేశారు.*



## 'ఎస్ఐఆర్'పై సీఎం ఫోకస్.. నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!

**గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచన**

- ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ నేతలకు సీఎం రేవంత్ హెచ్చరిక
- నిర్లక్ష్యం చేస్తే ఇన్‌చార్జిల మార్పు తప్పదని స్పష్టం
- పది రోజుల పాటు నేతల పనితీరుపై నిఘా
- పేదల ఓటు హక్కులను కాపాడాలని పిలుపు

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అత్యంత కీలక అంశంగా పరిగణిస్తోంది. ఈ విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించే నేతలపై కఠిన చర్యలు తప్పవని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పార్టీ ఆదేశాలను అమలు చేయడంలో విఫలమైతే నియోజకవర్గ ఇన్‌చార్జిలను మార్చేందుకు కూడా వెనుకాడబోమని హెచ్చరించారు. బుధవారం పార్టీ నేతలతో నిర్వహించిన జూమ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఐఆర్‌పై విస్తృతంగా చర్చించారు. ఓటరు జాబితాల నుంచి నిజమైన ఓటర్ల పేర్లు తొలగించే అవకాశం ఉందన్న నివేదికల నేపథ్యంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చే పది రోజుల పాటు నేతల పనితీరును పరిశీలిస్తామని,



## మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాంలి

- పులిగడ్డలో మత్స్యకార కుటుంబాలతో మంత్రి లోకేష్ మాటామంతీ
- మత్స్యకారులతో కలిసి పడవలో ప్రయాణం



పులిగడ్డ: రాష్ట్రంలో మత్స్యకార కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ మండలం పులిగడ్డ పల్లెపాలెంలోని మత్స్యకార కుటుంబాలతో నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పులిగడ్డ పల్లెపాలెంలోని నాయుడు వెంకటేశ్వరరావు, ఆయన సతీమణి మౌనిక, సింగోతు సుధీర్, సతీమణి శివపార్వతితో పాటు ఎస్.నరసింహస్వామి, కే.మశేన్ రావులతో మాట్లాడారు.

**వల విసిరి చేపల వేట**

పులిగడ్డలోని మత్స్యకార కుటుంబాలతో కలిసి వేణిపాయలో మంత్రి నారా లోకేష్ స్వయంగా పడవలో ప్రయాణించారు. మత్స్యకారుల జీవన స్థితిగతులను



## సింధు ఆసుపత్రికి వెళ్లిన విజయసాయిరెడ్డి

ముద్రగడ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన సాయిరెడ్డి మాజీ మంత్రి, కాపు నేత ముద్రగడ పద్మనాభం అస్వస్థతకు గురవడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్నరాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ముద్రగడ పద్మనాభం ఐసీయూలో చికిత్స పొందుతుండటంతో, విజయసాయిరెడ్డి నేరుగా ఆయన్ను కలవలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన కుమారుడు ముద్రగడ గిరి, ఇతర కుటుంబ సభ్యులు, వైద్యులతో మాట్లాడారు. ముద్రగడ ఆరోగ్య పరిస్థితి గురించి, చికిత్సకు ఆయన శరీరం స్పందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు.



## రూ.1000 కోట్ల ప్రభుత్వ స్థలం స్వాధీనం

హైదరాబాద్ శివార్లలోని ఐటీ కారిడార్‌లో భారీ కబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) భగ్నం చేసింది. శేరిలింగంపల్లి మండలం ఖానామెట్‌లో దాదాపు రూ.1,000 కోట్ల విలువైన ఐదెకరాల ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని

మిగతాది 2లో

## హైకోర్టులో సుమన్‌కు ఊరట



బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. సింగరేణి అధికారులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్న కేసులో ఆయనకు బుధవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరైంది. ఇద్దరు వ్యక్తుల పూచీకత్తును సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ తీర్పుతో గత కొంతకాలంగా రిమాండ్‌లో ఉన్న సుమన్‌కు ఊరట లభించినట్లయింది. కేసు నేపథ్యం పరిశీలిస్తే, గత మే 26న జరిగిన పార్టీ సమావేశంలో బాల్క సుమన్, నాంపల్లిలోని సింగరేణి భవన్, మందమర్రిలోని

మిగతాది 2లో

## నూతన పాలసీతో అరుదైన వ్యాధిగ్రస్తులకు స్వాంతన

- విశాఖ, కర్నూలు, తిరుపతిలో రిఫరల్ సెంటర్లు
- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా విజయవాడ సిదార్థ ప్రభుత్వ వైద్యకళాశాల
- జులై తొలివారంలో ఔషధ కంపెనీల వారితో ప్రత్యేక సదస్సు-
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- విజయవాడలో 'అరుదైన వ్యాధులు. చికిత్స'పై కార్యశాల

మిగతాది 2లో



# మత్స్యకార కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటాంలి

నారా లోకేష్ స్వయంగా పడవలో ప్రయాణించారు. మత్స్యకారుల జీవన స్థితిగతులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించారు. బోట్ల తయారీ, వినియోగం, చేపట



వేట, అమ్మకం, ఆదాయం, కుటుంబ స్థితిగతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. చేపల వేట నిషేధ సమయంలో ప్రజాప్రభుత్వం అందిస్తున్న మత్స్యకార భరోసాపైనా మంత్రి ఆరా తీశారు.

**పడవ కొనుగోలుకు రూ.2.50 లక్షలు**

చిన్న పడవల కొనుగోలుకు ఒక్కో పడవకు రూ.2.50 లక్షలు, పెద్ద పడవకు రూ.7.50 లక్షల వరకు వ్యయం అవుతుందని మత్స్యకారులు మంత్రికి వివరించారు. ఇక్కడపెద్ద బోట్లు నడవవని, చిన్న బోట్లను మాత్రమే వినియోగిస్తామని తెలిపారు. నెల్లూరులో బోట్లు తయారీ ఉందని వివరించారు. ఉదయం 2 నుంచి 3 గంటల సమయంలో చేపల వేటకు బయలుదేరి 9 గంటలకు తిరిగివస్తామని తెలిపారు. వలల్లో 15 రకాలు ఉంటాయని, వలలో పడిన చేపలను స్థానిక కంపెనీలకు విక్రయిస్తామన్నారు. కుటుంబానికి నెలకు రూ.20వేల వరకు సంపాదన ఉంటుందని, గ్రామంలో 300 మంది వరకు మత్స్యకారులు ఉన్నారని చెప్పారు. తమ గ్రామంలో ప్రస్తుతం రిజిస్టరైన చిన్న బోట్లు 60,, పెద్ద బోట్లు 15 వరకు ఉన్నాయని వివరించారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలు చదువుతున్నారని మత్స్యకారులు తెలిపారు. అనంతరం మంత్రి లోకేష్ స్వయంగా వలవేసి చేపలను పట్టారు.

**లిఆయిల్ సబ్సిడీ పెంచాలిలి**

తాము వినియోగించే బోట్లకు గత కొన్నేళ్లుగా లీటర్ డీజిల్ పై రూ.9 సబ్సిడీని ప్రభుత్వం అందిస్తోందని, దీనిని రూ.25 నుంచి రూ.30 వరకు పెంచాలని మత్స్యకారులు విజ్ఞప్తి చేశారు. వలలు, బోట్లు, ఇంజన్ కొనుగోలుపై సబ్సిడీ ఇవ్వాలని కోరారు. వరదల సమయంలో ఫిషింగ్ ల్యాండింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు వలల కోసం షెల్టర్స్, రాత్రి సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ఫ్లడ్ లైట్లను ఏర్పాటుచేయాలని కోరారు. మత్స్యకార కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువగళం పాదయాత్ర జువ్వలదిన్నెకు చేరుకున్నప్పుడు మత్స్యకారుల ఐకమత్యం, చూపించిన ప్రేమాభిమానాలు మరువలేనివన్నారు. మత్స్యకారుల ఆదాయం పెంపునకు కృషి చేస్తామని, ప్రజాప్రభుత్వంలో అన్ని విధాలా అండగా ఉంటుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

# నూతన పాలసీతో అరుదైన వ్యాధిగ్రస్తులకు స్వాంతన

అరుదైన వ్యాధిగ్రస్తులకు చికిత్స, ఆర్థికపరంగా భరోసా ఇచ్చేలా కొత్త పాలసీని తయారుచేయబోతున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా కర్నూలు, తిరుపతి, విశాఖపట్నంలో ఒక్కొక్కటి చొప్పున రిఫరల్ సెంటర్లను ఏర్పాటుచేసే విషయాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. విజయవాడలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీగా గుర్తించే విషయాన్ని పరిశీలిస్తున్నామని తెలిపారు. విజయవాడలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయంలో బుధవారం 'అరుదైన వ్యాధులు, నిర్ధారణ, చికిత్స అందించేందుకు ఉన్న మార్గాలు-భాగస్వామ్యుల అభిప్రాయాల సేకరణ' సదస్సు జరిగింది. ఈ సదస్సునుద్దేశించి శ్రీ మంత్రి సత్యకుమార్ (వర్చువల్) మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేదా వ్యాధి అరుదైనదనే కారణంతో రోగులకు వైద్యం అందకుండాపోకూడదనేదే ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించడం, ప్రత్యేకంగా వైద్యాన్ని అందించడం, బాధితులకు మానవత్వంతో కూడిన సంరక్షణ అందించడం ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా అరుదైన వ్యాధుల గుర్తింపు విషయంలో సదరు కుటుంబాలకు అవగాహన కల్పించడం తక్షణ కర్తవ్యమన్నారు. అరుదైన వ్యాధిగ్రస్తులకు ఉపయోగించే ఔషధాల ఉత్పత్తి, పంపిణీ, ఇతర అంశాలపై చర్చించేందుకు జులై మొదటి వారంలో ఫార్మా కంపెనీల వారితో సదస్సును ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఐసీఎంఆర్ లో ఉన్న విధంగా ఆరుదైన వ్యాధుల నమోదు తప్పనిసరి గా జరిగేలా 'రిజిస్ట్రే' విధానాన్ని అమల్లోనికి తెస్తామని పేర్కొన్నారు. అరుదైన వ్యాధిగ్రస్తులకు చికిత్సా విధానాన్ని కేరళలో బాగా అమలు చేస్తున్నారని, దీన్ని పరిశీలించి రాష్ట్ర అవసరాలకు తగ్గట్టుగా మార్పులు, చేర్పులతో అనుసరించే విధానాన్ని పరిశీలించాలని అధికారులకు మంత్రి సూచించారు. అరుదైన వ్యాధిగ్రస్తుల చికిత్స, పరిశోధనలు కొనసాగించంపై తాను ఇంతకుముందే ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీతో మాట్లాడగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. ఇదే అంశంపై వివిధ రంగాలకు చెందిన భాగస్వామ్యపక్షాలతో సంప్రదింపులు జరుపుతున్నానని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి శ్రీ లోకేష్ చొరవ చూపడంతో సంప్రదింపుల్లో వేగం మరింత పెరిగిందని పేర్కొన్నారు. సాధ్యమైనంత త్వరగా పాలసీని పూర్తిచేసి, కార్యాచరణ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుట్టిన పిల్లల్లో అరుదైన వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు 'యూనివర్సల్ నియోనాటల్ స్క్రీనింగ్' విధానాన్ని ప్రవేశపెట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం, రాష్ట్ర వ్యాప్తంగా ఉ చిన్న 34 జిల్లా సత్వర చికిత్స కేంద్రాలను ఈ విధానంలో భాగస్వాములు చేస్తామని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో అధిక వ్యయమయ్యే వ్యాధులతో బాధపడే వారిని ఆదుకునేందుకు దాతల నుంచి సహకారాన్ని అందుకునేలా ప్రయత్నా లు ఉండాలన్నారు.

**క్లినికల్ ప్రోటోకాల్ రూపొందించా**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శి సురేష్ కుమార్ మాట్లాడుతూ అరుదైన వ్యాధులతో బాధపడే వారిని అభా ఐడీ (డిజిటల్ హెల్త్ రిజిస్ట్రీ)తో అనుసంధానం చేయడం ద్వారా చికిత్స ఎక్కడ జరిగేదీ స్పష్టత వస్తుందన్నారు. అరుదైన వ్యాధులకు సంబంధించి వైద్యులు అందించే చికిత్సపై 'క్లినికల్ ప్రొటోకాల్ 'పటిష్టంగా ఉండాలన్నారు. అలాగే వైద్య సిబ్బందికి శిక్షణ తరగతులు జరపాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాధితులకు చికిత్స అందించడంపై వివిధ రంగాల వైద్య నిపుణులతో టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 2021లో రూపొందించిన పాలసీకి అనుగుణంగా రాష్ట్ర పాలసీ ఉండాలని పేర్కొన్నారు. అరుదైన వ్యాధులకు సంబంధించి చికిత్సా విధానాలు, కేసులను ముందుగానే గుర్తించడం అవసరాలకు తగ్గట్లు వెంటనే స్పందించే విధంగా పాలసీ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అరుదైన వ్యాధుల గుర్తింపుపై ప్రజలందరినోనూ అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.

అరుదైన వ్యాధులతో బాధపడే వారికి ఔషధాలు అందుబాటులో ఉండేవిధంగా ప్రభుత్వం చొరవ చూపాలని బాధిత రోగుల తల్లిదండ్రులు, ఎన్జీఓ సంస్థల ప్రతినిధులు కోరారు. విజయవాడలో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో బుధవారం అరుదైన వ్యాధులు గుర్తింపు-చికిత్స-పాలసీ రూపకల్పన-భాగస్వాముల సహకారం' పై సదస్సు బుధవారం జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ (వర్చువల్), వైద్య, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్, అదనపు డీఎంఈ డాక్టర్ రాధికారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్ కు చెందిన సీనియర్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ రమాదేవి మాట్లాడుతూ నవజాత శిశువులకు పుట్టుకతో వచ్చే రోగాల నిర్ధారణ జరగాల్సి ఉందన్నారు. దీనికోసం జన్మించిన మూడు, నాలుగు రోజుల్లోగా నవజాత శిశువులకు స్క్రీనింగ్ (న్యూబార్న్ స్క్రీనింగ్) జరగాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగిన అనంతరం చికిత్స అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. ఇండియన్ ఆర్గనైజేషన్ ఆఫ్ రేర్ డీసిజెస్ వ్యవస్థాపకులు డాక్టర్ ముత్యాల రామయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుచేస్తే రాష్ట్రంలోని ఫ్రంట్ లైన్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వేలూరు సీఎంసీ మాజీ ప్రొఫెసర్ బ్రిషా మాధురి మాట్లాడుతూ ఎముకలు, కండరాల సమస్యలు కలిగిన చిన్న పిల్లలను ఎలా గుర్తించాలన్న దానిపై వివరించారు. అరుదైన వ్యాధులను తొలిదశలో గురిస్తే ఫలితాలు ఆశాజనకంగా ఉంటాయన్నారు. కేరళకు చెందిన డాక్టర్ నిషా వేణుగోపాల్ మాట్లాడుతూ ఏఐ ఆధారిత డేటా ఇంటిగ్రేషన్ జరిగినట్లయితే అరుదైన వ్యాధిగ్రస్తులకు రిఫరల్ సిస్టమ్ మెరుగుపడుతుందన్నారు. నిమెన్ పిక్ ఇండియా సంస్థకు చెందిన నివిన్ తార మాట్లాడుతూ 'నిమెన్ పిక్" వ్యాధితో బాధపడే వారికి సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అమరావతి రేర్ డీసిజ్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకురాలు శోభారాణి మాట్లాడుతూ.. మస్క్యులర్ డిస్ట్రోఫీ వ్యాధిగ్రస్తులకు అండగా ఉన్నామన్నారు. అరుదైన వ్యాధిగ్రస్తులకు ఉపయోగకరంగా ఉండేలా ప్రత్యేకంగా రిహాబిలేషన్ సెంటర్లు ఉండాలని కోరారు.

# 'ఎస్ఐఆర్'పై సీఎం ఫోకస్.. నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్!

అలసత్వాన్ని ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. గ్రామీణ స్థాయిలో అవగాహన పెంచడంలో సర్పంచ్‌లు కూడా చురుగ్గా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. ఎస్ఐఆర్ అంశం చాలా సున్నితమైనదని, కొందరు నాయకులు దీన్ని తేలిగ్గా తీసుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికే జిల్లా వారీగా నివేదికలు తనకు అందాయని, పార్టీకి నష్టం కలిగే పరిస్థితులను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో మరిన్ని అవగాహన సమావేశాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణ బాధ్యతలను ఇన్‌చార్జి మంత్రులకు అప్పగించారు. ముఖ్యంగా పేదల ఓటు హక్కులను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఓటు కోల్పోతే ఇతర ప్రభుత్వ పథకాలపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉందని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సంఘం గురువారం నుంచి ఇంటింటి ఓటరు ధ్రువీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. జూన్ 25 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలన్నీ తమ తమ కార్యాచరణను ముమ్మరం చేస్తున్నాయి.

# రూ.1000 కోట్ల ప్రభుత్వ స్థలం స్వాధీనం

అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. ఈ స్థలంలో నిర్మించిన తాత్కాలిక షెడ్లు, గదిని కూల్చివేసి, భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది. మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే దారిలో ఉన్న సర్వే నంబర్ 42లోని ఈ విలువైన భూమిని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. చుట్టూ రేకులతో ఫెన్సింగ్ వేస్తుండగా రెవెన్యూ శాఖ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, అక్రమ నిర్మాణాలను తొలగించి, ఇది ప్రభుత్వ భూమి అని సూచిస్తూ బోర్డులను ఏర్పాటు చేసింది. మరోవైపు, రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మర్రిపల్లి గ్రామంలోని చెరువు కబ్జాను కూడా హైడ్రా అడ్డుకుంది. పట్టా భూమిలో ఆర్ఎంసీ యూనిట్ ఏర్పాటు చేసిన ఓ వ్యక్తి, వ్యర్థాలను చెరువులోకి డంప్ చేస్తూ సుమారు ఐదెకరాల చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించాడు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుతో హైడ్రా అధికారులు దర్యాప్తు చేసి, చెరువు శిఖం (ఎఫ్‌టీఎల్) పరిధిలో కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను తొలగించారు. చెరువులోకి వేసిన మట్టిని వెంటనే తొలగించాలని కబ్జాదారుడిని హైడ్రా ఆదేశించింది. కాగా, గత రెండేళ్లలో హైడ్రా ఏజెన్సీ రూ.1.10 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ చెరువులు, నాలాలు, పార్కులు, భూములను కబ్జాల నుంచి కాపాడినట్లు ఈ నెల ప్రారంభంలో వెల్లడించింది. వచ్చే ఏడాది నాటికి రూ.2 లక్షల కోట్ల విలువైన ఆస్తుల పరిరక్షణను లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

# హైకోర్టులో సుమన్‌కు ఊరట

జనరల్ మేనేజర్ కార్యాలయ అధికారులను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు అశాంతిని రేకెత్తించేలా ఉన్నాయని పేర్కొంటూ సింగరేణి అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు, మే 30న తెలంగాణ భవన్‌లో సుమన్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం న్యాయస్థానం ఆయనకు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జైలులో సుమన్‌ను పరామర్శించి, అధికార కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు.

# సింధు ఆసుపత్రికి వెళ్లిన విజయసాయిరెడ్డి

అనంతరం విజయసాయిరెడ్డి స్పందిస్తూ.. ఉన్నత రాజకీయ విలువలు కలిగిన ముద్రగడ పద్మనాభం గారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

# 'హాయ్'.. 'హార్ట్'తో ఆకట్టుకున్న సీఎం విజయ్



మరొక అభ్యర్థి 'హార్ట్ సింబల్' చూపించమని కోరగా, ఆయన ఆ విన్నపాన్ని కూడా తీర్చారు. దీంతో సభ ప్రాంగణమంతా చప్పట్లు, కేరింతలతో సందడిగా మారింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో తమిళగ వెట్రి కళగం పార్టీ విజయం సాధించిన తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన విజయ్, ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీపై ప్రత్యేక దృష్టి సారించారు.

# జొన్నగిరి ఇక 'స్వర్ణగిరి'.. సీమకు కొత్త వైభవం

ప్రాజెక్టులు పూర్తి చేసి, సాగునీరు ఇచ్చి సీమకు మళ్లీ జీవం పోశాం. గోల్డ్ మైనింగ్ తో సీమకు పూర్వ వైభవం వస్తుంది. ఈ ప్రాంతానికి జొన్నగిరి బదులు స్వర్ణగిరి అని పేరు పెట్టుకుందాం. 2047కు దేశాన్ని వికసిత్ భారత్ గా తయారు చేయాలన్నది ప్రధాని మోదీ కల. మన రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తయారు చేయాలన్నది నా ఆశయం."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**లిఏపీ అంటే రత్నగర్భలి**

"ఇక్కడ గోల్డ్ మైన్ వచ్చింది. ఇక్కడి ప్రజల జీవితాలు స్వర్ణమయం కావాలి, ఈ గ్రామాన్ని దత్తత తీసుకుని స్వర్ణగిరి మోడల్ విలేజ్ గా అభివృద్ధి చేస్తారు. రాయలసీమను రతనాల సీమగా తయారు చేస్తామని చెప్పిన మాటను నెరవేర్చుకుంటున్నాం. స్వర్ణగిరి గ్రామం నుంచే ఈ ప్రణాళిక ప్రారంభం అయ్యింది. ఇక దేశమంతా స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ గురించే మాట్లాడుతుంది. దేశం ఇప్పుడు 800 కిలోల బంగారాన్ని దిగుమతి చేసుకుంటోంది. చమురు తర్వాత ఇదే అతిపెద్ద దిగుమతి. బంగారం అంటే మనందరికీ ఎంతో మమకారం. బంగారం ఉంటే మనకు గౌరవంగా భావిస్తాం. తొలి ఏడాది 400 కిలోలు నుంచి ప్రారంభించి 50 మెట్రిక్ టన్నుల బంగారం ఉత్పత్తికి చేరుకుంటాం. ఏటా ఉత్పత్తి అయ్యే బంగారంతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మొత్తంలో కొంత మేరైనా తగ్గుతుంది. దీంతో విదేశీ మారక నిల్వల్ని కొంత కాపాడుకోవచ్చు. స్థానిక యువతకు కూడా పెద్ద ఎత్తున ఉద్యోగాలు కూడా వస్తాయి. ఈ గోల్డ్ మైన్ ప్రాజెక్ట్ ఈ ప్రాంత అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్ అవుతుంది. బంగారం ఎక్కడికో తరలించి ఆభరణాలు తయారు చేసే బదులు ఇక్కడే ఓ జ్యుయలరీ పార్కు కూడా ఏర్పాటు చేస్తాం. ఈ పరిశ్రమకు అనుమతులు, భద్రత కూడా కల్పిస్తాం. స్వర్ణగిరి నుంచి ఎయిర్ పోర్టుకు హెలికాప్టర్ ద్వారా బంగారం తరలించే ప్రాజెక్టు చేపడతాం. ఆంధ్రప్రదేశ్ అంటే అన్నపూర్ణ మాత్రమే కాదు...ఆంధ్రప్రదేశ్ అంటే రత్నగర్భ. మన రాష్ట్రంలో పండని పంటలు లేవు... దొరకని ఖనిజాలు లేవు. మంగంపేట బెరైటీస్, కడప లైమ్ స్టోన్, యురేనియం, విశాఖ ఏజెన్సీలో బాక్సైట్ ఉంది. చీమకుర్తి గెలాక్సీ గ్రానైట్, కుప్పంలో గ్రీన్ గ్రానైట్, శ్రీకాకుళంలో బ్లూ గ్రానైట్. గూడూరు మైకా, నెల్లూరు సిలికా, ఉత్తరాంధ్ర తీరంలో బీచ్ శాండ్. అనంతపురం, కడపలో ఐరన్ ఓర్.... కేజీ బేసిన్ లో గ్యాస్, పెట్రోల్ లభ్యమవుతాయి. ఈ వనరులను సద్వినియోగం చేసుకునేలా వాల్యూ ఎడిషన్ పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నాం. సిమెంటు, స్టీల్ పరిశ్రమలు ఏపీకి వస్తున్నాయి. ఈ గనులు, వచ్చే పరిశ్రమలతో ఇక్కడి యువతకు ఇక్కడే ఉపాధి కల్పిస్తాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు ఏపీ ఓ మోడల్. గత పాలకులు అక్రమ సంపాదన కోసం పరిశ్రమల్ని బయటకు తరిమేశారు. కేవలం ఎన్డీఏ ప్రభుత్వ బ్రాండ్ తోనే పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారు. సీమలో ప్రతి జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తున్నాం. స్పేస్, ఏరో స్పేస్, డిఫెన్స్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, స్టీల్, సిమెంట్, క్లీన్ ఎనర్జీ రంగాల్లో భారీగా పెట్టుబడులు వస్తున్నాయి. కర్నూలు జిల్లాలో దేశంలో అతిపెద్ద డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తున్నాం. ఓర్వకల్లు పారిశ్రామిక నోడ్‌ను అభివృద్ధి చేస్తున్నాం. కర్నూలులో హైకోర్టు బెంచ్‌ను తీసుకువస్తాం. అనంతపురంలో నాడు కియా తెచ్చాం. నేడు క్స్ష




జనరేషన్ ఫైటర్ జెట్ల ప్రాజెక్టు తెచ్చాం. 2028 ఉత్పత్తి లక్ష్యంగా కడప జిల్లాలో జూలై 3న రాయలసీమ స్టీల్ ప్లాంట్ కు శంకుస్థాపన చేస్తున్నాం. కొప్పర్తి ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేస్తున్నాం. తిరుపతిలో రాయల్ ఎన్ ఫీల్డ్ పరిశ్రమ తీసుకువచ్చాం. నేను రాయలసీమ బిడ్డను. రాయలసీమను రతనాల సీమగా చేస్తాం. స్వర్ణగిరి గోల్డ్ ఫీల్డ్ నుంచి కొత్త చరిత్ర మొదలైంది... ఇక స్వర్ణ మయమే. అంతా కలిసి స్వర్ణాంధ్ర విజన్ 2047 కలను నిజం చేసుకుందాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు. 'రాయలసీమకు నీరిచ్చి ముఖ చిత్రాన్ని మార్చింది కూడా మా ప్రభుత్వమే. కేవలం రెండేళ్లలో సీమలో సాగునీటి ప్రాజెక్టులకు ఏకంగా రూ.12,484 కోట్లు ఖర్చు చేశాం. తెలుగుగంగ, గాలేరు నగరి, హంద్రీ నీవా, ూజ, ూజ, ఖజ జూూచీూ, ూ=దీజ వంటి ప్రాజెక్టులను పూర్తి చేసి సీమ గతిని మార్చాం. రాయలసీమను పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో హార్టికల్చర్ హబ్ గా చేసే ప్రణాళికలు రూపొందించాం. హంద్రీ నీవా కాలువల వెడల్పు పూర్తి చేసి రిజర్వాయర్లు, చెరువులు నింపాం. తిరుపతి, శ్రీశైలం, ఒంటిమిట్ట వంటి పుణ్యక్షేత్రాల పవిత్రతను కాపాడుతున్నాం. టెంపుల్ టూరిజంతో పాటు... గండికోట వంటి ప్రాంతాలను ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలుగా చేస్తున్నాం. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర సాయంతో ఆక్సిజన్ ఇచ్చి... వ్యవస్థలను గాడిన పెడుతున్నాం. ఏపీని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7 వేల చొప్పున డబ్బులు వేశాం. ప్రతీ నెలా మొదటి తారీఖున పేదలకు, వృద్ధులకు పెన్షన్ అందిస్తున్నాం. వచ్చే నెలలోనే తల్లికి వందనం కింద పిల్లలందరికీ నిధులు జమ చేస్తాం. హామీ ఇవ్వక పోయినా 10,800 మంది ఉద్యోగులను సీపీఎస్ నుంచి పాత పెన్షన్ స్కీంకు తీసుకువచ్చాం. ఈ నిర్ణయం వల్ల ఒక్కొక్కరికీ గరిష్ఠంగా రూ.3 కోట్ల వరకూ ప్రయోజనం కలుగుతుంది. ప్రభుత్వానికి భారమైనా... ఉద్యోగులకు మేలు చేయాలనే భావనతో ఈ నిర్ణయాలు తీసుకున్నాం."అని ముఖ్యమంత్రి వివరించారు.

**లిమన బంగారం... మన వ్యాపారులకేలి**

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జొన్నగిరిలో ఉత్పత్తి చేసిన బంగారంతో చేసిన ఏపీ మ్యాప్ ను జియో మైసూర్ సర్వీసెస్, డెక్కన్ గోల్డ్ మైన్స్ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వానికి బహుకరించాయి. ఈ జ్ఞాపికను సీఎం చంద్రబాబు అందుకున్నారు. బంగారంతో తయారు చేసిన ఈ జ్ఞాపికను అమరావతిలో ఏర్పాటు చేయబోయే మ్యూజియంలో ప్రతిష్టిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్స్ నుంచి ఉత్పత్తి అయిన బంగారాన్ని రాష్ట్రంలోని జ్యుయలరీ కంపెనీలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అందించారు. ఏపీలో ఉత్పత్తి అయిన బంగారం రాష్ట్రంలోని వ్యాపారులకే విక్రయిస్తామని జియో మైసూర్ సంస్థ ప్రకటించింది. స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం కలిగేలా ఇక్కడే విక్రయాలు చేస్తామని ఈ సంస్థ స్పష్టం చేసింది. జొన్నగిరి గోల్డ్ ఫీల్డ్ లో ఉత్పత్తి అయిన బంగారాన్ని వాసవీ జ్యూయలర్స్, సాయి సంతోష్ జ్యుయలర్స్, మధుమూర్తి జ్యుయలర్స్ , ఎమరాల్డ్ జ్యుయలర్స్ వంటి సంస్థలకు సీఎం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ .



పల్లె వెలుగు మంగళగిరి. మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ ఎగువన కొలువైన పానకాల లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించారు. పానకాల స్వామి వారికి పట్టువస్త్రాలతోపాటు పానకం నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనాలు, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకునేందుకు విచ్చేసిన పవన్ కళ్యాణ్ కి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు మంగళవాద్యాలతో స్వాగతం పలికారు. రాష్ట్ర మెడికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చిల్లపల్లి శ్రీనివాస్ తదితరులు పవన్ కళ్యాణ్ తో ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అడిషనల్ డీఎంహెచ్ఓ శారదాబాయి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24: నంద్యాల జిల్లా అడిషనల్ డిఎంహెచ్ ఓ శారదాబాయి బుధవారం బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రికార్డులను చేశారు. మండలంలో ఎంతమంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారు, వారికి ఏ విధమైన చికిత్సలు జరుగుతున్నాయి అన్న విషయంపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. బండి ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బండి ఆత్మకూరు 1,2, నంద్యాల మండలం కొత్తపల్లిలో 1,2 సచివాలయాల్లో, బండి ఆత్మకూరు,ఏ కోడూరు,బి కోడూరు, పార్నపల్లి, కాకనూరు గ్రామాలలో 21 మంది క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గుర్తించడం జరిగిందని, వారికి వివిధ స్థాయిలో వైద్య సేవలను అందిస్తున్నామని వైద్యాధికారి భావన రెడ్డి అడిషనల్ డిఎంహెచ్ శారద బాయి కి వివరించారు. ఈనెల 28న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని శారదాబాయి వైద్యాధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సవిత, భావన రెడ్డిలు పాల్గొన్నారు.


## పంచ సూత్రాలతో రైతుల అభివృద్ధి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24: బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న పార్లపల్లి, బండి ఆత్మకూరు గ్రామాలలో చేపట్టిన సర్వే కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పర్యవేక్షించారు. మండలంలోని ప్రతి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది ప్రతిరోజూ 90 రైతు కుటుంబాలను కలిసి అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం నిర్దేశించిన ఐదు సూత్రాలు, నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటలు, వ్యవసాయ సాంకేతికత, ఆహార శుద్ధి తో పాటు ప్రభుత్వ మద్దతు గురించి రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. ఏపీఎంఎస్ యాప్ నందు జియో ఫెన్సింగ్ ద్వారా పకడ్బందీగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మండలంలోని 13 రైతు సేవా కేంద్రాలలో 7980 రైతు కుటుంబాలు ఉండగా ప్రతిరోజు ఒక్కొక్క గ్రామంలో 90 కుటుంబాల ఇంటింటా సర్వే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఇబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది భారతి పుష్పలత రైతులు పాల్గొన్నారు. **వరి మినీ ఇట్లు పంపిణి.**

బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న అయ్యవారి కోడూరు గ్రామ రైతులకు వరి మినీ కిట్లను పంపిణీ చేశారు. మార్టేరు ఎంటియు 1462 రకం గల కొత్తరకం విత్తనాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, స్వర్ణ గ్రామ కార్యదర్శి భార్గవి, వి ఏ ఏ శ్రీనివాసరెడ్డి తదితరులు పంపిణీ చేశారు.

## పెళ్లి వేడుకకు హాజరైన బుడ్డా శేషారెడ్డి



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామానికి చెందిన సగిలే కృష్ణారెడ్డి కుమార్తె వివాహానికి వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి హాజరయ్యారు. ఆత్మకూరులో బుధవారం జరిగిన పెళ్లి వేడుకలు హాజరైన బుడ్డా శేషారెడ్డి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ ముడిమెల పుల్లారెడ్డి, నారపురెడ్డి తులసి రెడ్డి, చింతకుంట నరసింహారెడ్డి,సగిలె కృష్ణారెడ్డి, ఎర్రం శంకర రెడ్డి, లింగాపురం శ్రీనివాసులు, తదితరులు హాజరయ్యారు.

# నంద్యాల లో వైద్య విద్యా సదస్సు.

- **నంద్యాల ఐఎంఏ, హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అపోలో ఆసుపత్రి సంయుక్త నిర్వహణ.**
- **వక్తలుగా పాల్గొన్న హైదరాబాద్ అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ అపోలో ఆసుపత్రి సహకారంతో స్థానిక మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి,వాస్క్యులర్ సర్జన్ డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్ ముఖ్య వక్తలుగా పాల్గొని మల్టీమీడియా సహకారంతో ప్రసంగించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ప్రసంగిస్తూ వెన్నెముక శస్త్ర చికిత్సలో నూతన విధానాలపై వైద్యులకు అవగాహన కల్పించారు. డాక్టర్ రాహుల్ లక్ష్మీనారాయనన్ మాట్లాడుతూ కాలు రక్తనాళాలలో రక్త సరఫరా సమస్యలు వచ్చినప్పుడు అనుసరించాల్సిన శస్త్ర చికిత్స విధానాలను వివరించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు ప్రాక్టీస్ చేసినంత కాలం తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం పెంచుకుంటూ ఉండాలని, తద్వారా నూతన వైద్య విధానాలు, పరికరాలపై అవగాహన కలిగి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు,రాష్ట్ర ఐఎంఏ మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్,అపోలో ఆసుపత్రి ప్రతినిధి రమణ, అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు, పాల్గొన్నారు.





# నంద్యాల జిల్లా టిడిపి బలోపేతానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి.

- **ఓటర్ నమోదులో జాగ్రత్తలు వహించాలి.**
- **టీడీపీ పార్టీ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలి.**
- **నంద్యాల టిడిపి జిల్లా సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు మరియు పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు మరియు ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రక్రియ (ఎస్ఐఆర్) పై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవడం, ఇప్పటికే ఉన్న ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకోవడంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ) అందించే ఫామ్‌లను నింపేటప్పుడు ఎటువంటి తప్పులు లేకుండా జాగ్రత్తలు వహించాలని, తద్వారా దరఖాస్తులు తిరస్కరణకు గురికాకుండా చూడాలని కార్యకర్తలకు స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం జారీ చేసే ప్రతి ఆదేశాన్ని, కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా అమలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, తెలుగుదేశం పార్టీని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, రాబోయే రోజుల్లో పార్టీ విజయానికి ఐక్యతతో కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి నాయకులు, పార్టీ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## దాడిలో గాయపడి న్యాయం కోసం పోలీసుస్టేషన్ కు వెళితే బాధితుల పైన పోలీస్ అధికారులు ఫోక్సో కేసు నమోదు చేస్తామనిబెదిరించడం దుర్మార్గం.

- **అధికారపార్టీ కార్యాలయం గా రుద్రవరం పోలీస్ స్టేషన్ .**
- **బాధితునికి న్యాయం జరగకపోతే పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తాం . సిపిఐ .**
- **ఎస్పీ కి పిర్యాదు చేసిన స్పందించని సిఐ.**

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల జిల్లా రుద్రవరం మండలం పెద్ద కంబులూరు గ్రామానికి చెందిన పగిడాల నరసింహ కుటుంబంపై లాక నందకిషోర్ వారి కుటుంబ సభ్యులు అమానుషంగా దాడి చేసిన సంఘటనపై ఫిర్యాదు చేయడానికి రుద్రవరం పోలీస్ స్టేషన్ వెళ్లగా ఎస్సై, సీఐ బాధితులు ఇచ్చిన ఫిర్యాదును ఏమాత్రం పట్టించుకోకపోగా తిరిగి పగిడాల నరసింహపై ఫోక్సో కేసు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజసం అని న్యాయం కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లిన బాధితుని పై ఇటువంటి సంఘటన జరగడం బాధాకరమని, వెంటనే రుద్రవరం పోలీసులు పగిడాల నరసింహ కు జరిగిన సంఘటనపై విచారించి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితునికి తగిన న్యాయం చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఐ. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రుద్రవరం పోలీసు ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన నిర్మిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్, సిపిఐ రుద్రవరం మండల కార్యదర్శి పి బాల నరసింహుడు హెచ్చరించారు.

రుద్రవరం మండలం పెద్ద కమ్మలూరు గ్రామానికి చెందిన పగిడాల నరసింహ ట్రాక్టర్ తో తన పొలం దున్ని గ్రామ చెరువు కట్టమీద వస్తుండగా లాక నందకిషోర్ సంబంధించిన గొర్రెలు శబ్దంతో బెదురుతాయని అమానుషంగా పగిడాల నరసింహను నానా బూతులు తిడుతూ దాడి చేయడం జరిగిందని తెలిపారు . దీనికి సంబంధించిన విషయంపై లాకా నందకిషోర్ కుటుంబ సభ్యులు కూడా పగడాల నరసింహ కుటుంబ సభ్యులపై కూడా దాడి చేయడం జరిగిందని, తనకు జరిగిన అన్యాయంపై ఈ విషయాలన్నీ రుద్రవరం పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేసి న్యాయం కోసం వెళ్లగా దాదాపు పది రోజుల వరకు ఏమాత్రం పట్టించుకోకపోగా తిరిగి పోలీస్ స్టేషన్లోని ఎస్సై, సీఐలు పగిడాల నరసింహ ను మైనర్ బాలికను చేయి పట్టుకుంటావా నీపై ఫోక్ షోకేస్ పెడుతుంది పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని అన్నారు.సామాన్య మధ్యతరగతి పేదవారికి న్యాయం కోసం పోలీసులను ఆశ్రయిస్తారని కంచె చేను మేసినట్టుగా పేదవాడికి న్యాయం దక్కకపోగా తిరిగి అతనిపైనే అక్రమంగా కేసులు నమోదు చేస్తామని బెదిరించడం పోలీస్ అధికారులకు తగదని అన్నారు . వెంటనే పగిడాల నర్సింహకు జరిగిన అన్యాయం పైన విచారణ జరిపించి అతనికి న్యాయం చేయాలని లేని పక్షంలో జరగబోయే ఆందోళనలకు పోలీసులే బాధ్యత వహిస్తారని హెచ్చరించారు.





# తంగడంచ చెరువుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి.

- క్షేత్రస్థాయిలో చెరువు పనులపై కలెక్టర్ సమీక్ష. - నీటి నిల్వ పెంపుపై అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు.

- చెరువు అభివృద్ధిలో నిర్లక్ష్యానికి తావులేదు.
- ప్రజల అవసరాలకు అనుగుణంగా చెరువు అభివృద్ధి పనులు.
- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** జలధార – జలహారతి కార్యక్రమం కింద తంగడంచ చెరువులో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు శాశ్వత ప్రయోజనం కలిగించే విధంగా, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో తంగడంచ చెరువు పరిధిలో చేపడుతున్న ఫీడర్ ఛానల్, నీటి ప్రవాహ మార్గాల అభివృద్ధి, చెరువు కట్టల బలోపేతం, నిల్వ సామర్థ్య పెంపు పనులపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, తంగడంచ చెరువు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. చెరువులోకి నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచే ఫీడర్ ఛానల్ పనులు పూర్తిస్థాయిలో అమలైతే గతంలో కంటే అధికంగా నీటి నిల్వ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కేవలం పనులు పూర్తి చేయడమే కాకుండా, వాటి ద్వారా చెరువు నిల్వ సామర్థ్యం ఎంత పెరుగుతుందో, భూగర్భ జలాల రీఛార్జ్ ఎంత మేరకు మెరుగుపడుతుందో స్పష్టమైన వివరాలతో అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. చెరువు పరిధి, ఫీడర్ ఛానళ్లు, సప్లై ఛానళ్లు, ఆక్రమణల వివరాలు, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం, అదనంగా సృష్టించగల నిల్వ సామర్థ్యం తదితర అంశాలపై సమగ్ర స్కెచ్‌లు రూపొందించాలని ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. తంగడంచ చెరువును కేవలం అభివృద్ధి పనులకే పరిమితం కాకుండా గ్రామ ప్రజలు, రైతులకు ఉపయోగపడే ఆదర్శ జలవనరుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పేర్కొన్నారు. చెరువు అభివృద్ధి ద్వారా సాగునీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల మట్టాలు మెరుగుపడేలా చర్యలు ఉండాలని తెలిపారు. డీఎంఎఫ్ నిధులతో చేపడుతున్న పనుల్లో ప్రతి రూపాయి ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా వినియోగించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. పనుల అమలులో జాప్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ ఉండకూడదని ఆదేశించారు. చెరువు పరిసరాల్లో అక్రమ తవ్వకాలు, ఆక్రమణలు, భూవినియోగ మార్పులపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువు భూముల పరిరక్షణకు సంబంధించి పూర్తి వివరాలను సేకరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జలధార – జలహారతి కార్యక్రమం ద్వారా చెరువుల అభివృద్ధి, నీటి నిల్వ పెంపు, భూగర్భ జలాల రీఛార్జ్, గ్రామీణ జీవనోపాధి బలోపేతం లక్ష్యాల సాధనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జలవనరుల ఎస్ఈ శివశంకర్, డ్వామా పీడీ సూర్యనారాయణ, భూగర్భ జల శాఖ డీడీ రఘురామ్, ఇరిగేషన్ డీఈ, ఎఈలు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో స్వచ్ఛమైన తాగునీటి కోసం ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభం.

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ప్రజలకు, శిక్షణా కార్యక్రమాలకు హాజరయ్యే వారికి స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండేలా మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి ప్రజలకు ఉపయోగపడే మౌలిక సదుపాయాలను కల్పించడం అభినందనీయమన్నారు. మానవ వనరుల అభివృద్ధి కేంద్రానికి ఆర్ ఓ ప్లాంట్ కాంట్రాక్టర్ జగన్ రెడ్డి ఉచితంగా ఆర్ ఓ వాటర్ ప్లాంట్‌ను అందించడం పట్ల ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అలాగే సుమారు 2.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న ఈ ఆర్ ఓ ప్లాంట్ ద్వారా కేంద్రానికి వచ్చే అధికారులు, సిబ్బంది, శిక్షణార్థులు స్వచ్ఛమైన తాగునీటిని పొందగలరని పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీటి పాత్ర ఎంతో కీలకమని, ఇటువంటి కార్యక్రమాలు ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ నాగరాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ శ్రీనివాసులు తదితర అధికారులు పాల్గొని ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడాన్నే ప్రకృతి వ్యవసాయం పీఎండీఎస్.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక గడివేముల మండలం తిరుపాడు గ్రామంలో భూసారాన్ని పెంచడానికి రైతులకు పిఎండిఎస్ పద్ధతిని పాటించాలని 30 రకాల విత్తనాలను రైతులకు చల్లించడం జరిగింది . వాటిలో భాగంగా నంద్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజరు శ్రీనివాసులు అడిషనల్ డిపిఎం సలాం రావడం జరిగింది పీఎండీఎస్ విత్తనాలు వేసిన ఫీల్డ్ లను పరిశీలించడం జరిగింది . వాటిలో భాగంగా 25 రకాల విత్తనాలు భూమిలో మొలిసి ఉండడం గమనించడం జరిగింది .డిపిఎం చిన్న శీలన్న ఎకరా పొలంలో పిఎండిఎస్ చల్లడం జరిగింది

**పి మనోహర్ రెండెకరాల్లో పిఎండిఎస్ వేయడం జరిగింది ,**

పి దొరస్వామి ఒక ఎకరా పొలంలో పీఎండీఎస్ వెయ్యడం జరిగింది ఈ ఫీల్డ్ లను డిపిఎం విజిట్ చేయడం జరిగింది మరియు బుజనూరు గ్రామంలో సి.రవి పొలంలో బెండ పంటకు చేసిన కషాయాలు దశపర్ణికషాయం చూడడం జరిగింది మరియు ద్రవ జీవామృతం 200 లీటర్లు తయారు చేయడం జరిగింది, డిపిఎం మాట్లాడుతూ రైతులకు పిఎండిఎస్ ఉపయోగాలు గురించి చెప్పడం రైతుగా అధిక ఆదాయము పొందాలని పలు పంటలు వేసుకోవాలని పిఎండిఎస్ వల్ల తక్కువ వర్షం పడిన విత్తనాలు మొలకలు వస్తాయి పెల్లెటైజేషన చేయడం వలన విత్తనాలు చెడిపోకుండా ఉంటాయి తక్కువ వర్షపాతం పడిన




ఈ పేలుటైజేషన్ చేసిన విత్తనాలు మొలుస్తాయి వర్షం పడితే ప్రధాన పంటలు వేసుకోవచ్చు లేకపోతే పిఎండిఎస్ను కంటిన్యూ చేసుకొని ఆదాయాన్ని తీసుకోవచ్చు లేక పశువులకు ఆహారంగా కూడా ఉపయోగపడుతుంది లేకుంటే భూమిలో కలియదును కోవడం వల్ల రెండు టన్నుల ఎరువుతో సమాసమానంగా భూమికి సత్వ కలుగుతుందని చెప్పడం జరిగింది మరియు గ్రామంలో ఉన్న ప్రతి రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తే పి ఎం డి ఎస్ పద్ధతులు చేస్తే ప్రతి రైతు పురుగుమందులు తగ్గించుకొని భూమిని సారవంతం చేయాలని రైతులందరికీ చెప్పడం జరిగింది రైతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం పొందుతారు అని చెప్పడం జరిగింది. మరియు రైతులకు జీవామృతం 200 లీటర్లు తయారు చేసి డెమో చేసి చూపడం జరిగింది జీవామృతం ఎంత మోతాదులలో ఏమీ వాడాలా వాటి ఉపయోగాల గురించి రైతులకు వివరించడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎఫ్ఎమ్టిఎస్ జి రాజశేఖర్ మరియు కె ప్రభావతమ్మ డిజిటల్ బాల వెంకటేశు మరియు హరికృష్ణ మరియు టీ ఐ సి ఆర్ పి లు మేఘన మనిషా బాయి రైతులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు యువత ముందుకు రావాలి..

పాణ్యం జూన్ 24 పల్లె వెలుగు : అంతర్జాతీయ




మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని శాంతిరామ్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ లో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నంద్యాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సహకారంతో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ కృష్ణమూర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. ఎస్.వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు మంచి అలవాట్లను పెంపొందించుకొని దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో యువత కీలక పాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు కలిసి మన దేశంలో ముఖ్యంగా యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం పెరుగుతోందని దీనిని అరికట్టేందుకు పూర్తిగా సహకరిస్తామని,ఎలాంటి హానికరమైన లేదా చట్టవిరుద్ధమైన డ్రగ్స్‌ను ఏ విధంగానూ వినియోగించబోమని, యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తామని, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ సమాజాన్ని, దేశాన్ని డ్రగ్స్ రహిత భారతదేశంగ తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు ప్రతిజ్ఞ చేశారు.



# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుకు రావాలి.

పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. బుధవారం కర్నూలు క్లస్టర్ యూని వర్సిటీలో నిర్వహించిన






అవగాహన కార్యక్రమంలో మూడో పట్టణ సీఐ శేషయ్య విద్యార్థులకు మాద కద్రవ్యాల వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు,నార్కో టెర్రరిజం ముప్పుపై అవగాహన కల్పించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చీణూా చాక్ష్– 1985, ఈగల్ విభాగం చేపడుతున్న ప్రత్యేక ఆపరే షన్లు, డ్రగ్స్ సమాచారానికి ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972 వినియోగంపై వివరించారు. అనంతరం విద్యార్థులతో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ ఇంచార్జ్ అక్తార్ భాను ఈగల్ టీం హెడ్ కానిస్టేబుల్ ఎలిషా కానిస్టేబుల్ మాసూమ్ వలి. స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీ కోఆర్డినేటర్ శివ శంకర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

## చంద్రబాబు సభకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముడు.

**ఆదోని నుండి ఆది కృష్ణమ్మ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు.**





ఆదోని (పల్లె వెలుగు): ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండ పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా, ఆదోని నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుడిసె అదికృష్ణమ్మ ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు గుడిసె శ్రీరాములు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పత్తికొండకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీసీల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు వడ్డెమన్ గోపాల్ బజారుప్ప వీరేష్ కపాటి మాజీ సర్పంచ్ మాధవ. మురళి మహాదేవ కుప్పగల్ హనుమంత్ గణేకల్ బంగారు బాబు కొము ఉపేంద్ర దేవేంద్ర బేచిగేరి ఓంకార్ ఖాసీం రామాంజినేయులు కపాటి ఈరన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 10 బీసీ విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ప్రారంభం

## తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అని మరోసారి నిరూపించుకుంది



ఆదోని (పల్లె వెలుగు): బీసీ విద్యార్థుల తరఫున నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ బాబు బీసీ మంత్రి ఎస్ సవితమ్మ కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్క పిల్లలు చదువుకోవాలి, పిల్లల చదువుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారశీ అందిస్తుందని ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపినారు, అంతేకాదు రాష్ట్రంలో బడుగు బలహీన బీసీ వర్గాల విద్యార్థులకు చదువుకోడానికి ఆర్థిక పరిస్థితి అడ్డు రాకూడదని రాష్ట్రంలో 10 బీసీ వసతి గురుకుల పాఠశాలలు 5 బాలికలకు 5 బాలురాలకు అనుమతి ఇచ్చినారు, అందులో కర్నూలు జిల్లాలో పత్తికొండ మరియు మంత్రాలయం లో రెండు వసతి గురుకుల పాఠశాలలు రావడం సంతోషకరం, అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల పట్ల విద్యార్థుల జీవనశైలి బాగుండాలని విద్యార్థులకు అన్ని విధాలుగా విద్యాశాఖ నుంచి ఆదుకోవడంలో ఎప్పుడు ముందుంటాడు, మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ కూడా బీసీల పట్ల బీసీ విద్యార్థుల పట్ల అన్ని విధాలుగా సహాయం చేస్తూ నిరంతరం శ్రమిస్తూ ఉంటారు, విద్యార్థుల తరఫున సంతోషంతో కృతజ్ఞతలు తెలిపినారు.

# ప్యాపిలిలో 'సర్' కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డోన్ ఆర్ డి ఓ పి. నరసింహులు





పల్లె వెలుగు -ప్యాపిలి ప్యాపిలి పట్టణంలో ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' కార్యక్రమ నిర్వహణను డోన్ ఆర్డీఓ పి. నరసింహులు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్టణంలోని వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో బూత్ స్థాయి అధికారులు బూత్ స్థాయి ఏజెంట్లు నిర్వహిస్తున్న ఓటర్ల పునశ్చరణ ధృవీకరణ ప్రక్రియను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ స్థానిక ఓటర్లను కలిసి, వారికి ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. కార్యక్రమ పురోగతిపై బీఎల్ఓలతో సమీక్ష నిర్వహించి, వారికి పలు కీలక సూచనలు జారీ చేశారు. త్వరితగతిన డిజిటలైజేషన్ పూర్తి చేయాలి: ఆర్డీఓ శ్రీ పి. నరసింహులు మాట్లాడుతూ.. ఓటరు జాబితా పారదర్శకతకు ఈ కార్యక్రమం ఎంతో కీలకమైనదని పేర్కొన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, సేకరించిన వివరాల డిజిటలైజేషన్‌ను ఎలాంటి తప్పులు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా నిర్దేశిత గడువులోగా లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ కుమార్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ రెడ్డి, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుజాత బాయ్, బీఎల్ఓలు, బీఎల్ఏలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సుందరీకరణను పాడు చేసే వారిపై కఠిన చర్యలు

- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం
- కలెక్టరేట్ ప్రాంగణంలో వాల్ పోస్టర్లు తొలగింపు



పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : నగర సుందరీకరణను పాడు చేసే వారిని గుర్తించి కఠిన తీసుకోక తప్పదని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో గోడలపై ఉన్న పోస్టర్లను తొలగింపజేశారు. గాయత్రి ఎస్టేట్, బుధరపేట ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ముఖ్య కూడళ్లలో, డివైడర్ల మధ్య స్తంభాలపై, గోడలపై రాజకీయ పార్టీలు, మత సంస్థలు, ప్రైవేటు సంస్థలు, బ్యానర్లు, సినిమా పోస్టర్లు అతికించడం వల్ల లక్షలాది రూపాయల ప్రజాధనంతో చేపట్టిన సుందరీకరణ పనులు పాడు అవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు సైతం చట్ట విరుద్ధ చర్యలను అడ్డుకోవాలని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్స్, సీసీ కెమెరాల వద్ద బ్యానర్లు అడ్డుగా ఉండటం వల్ల ట్రాఫిక్ అంతరాయం, ప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో విచారణకు అవసరమైన కెమెరా దృశ్యాలు దొరకకపోవడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయని కమిషనర్ తెలిపారు. నగర సుందరీకరణను కాపాడేందుకు ప్రతి సంస్థ నగరపాలక సంస్థకు సహకరించాల్సిన బాధ్యత ఉందని సూచించారు. దీనిని ఎవరైనా అతిక్రమించి నగర సుందరీకరణ పనులకు భంగం కలిగిస్తే, మున్సిపల్ కౌన్సిల్ సి.ఆర్.నెం:78 ప్రకారం భారీ జరిమానాతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

# మహిళా, బాలల రక్షణకు సమన్వయంతో కృషి చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 24 మహిళలు, బాలల భద్రత మరియు సంక్షేమం కోసం అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుంచి మహిళా, శిశు సంక్షేమం, విద్య, వైద్యం తదితర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలలకు సంబంధించిన ప్రతి ఫిర్యాదుపై అధికారులు వెంటనే స్పందించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి వారికి నైతిక ధైర్యం కల్పించాలన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు సంబంధించి కేసుల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళా, బాలల హక్కుల పరిరక్షణలో ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ నరసింహ పేర్కొన్నారు.

# విపత్తు నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి.

## జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.






పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో సంభవించే ప్రకృతి విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2026 సంవత్సరానికి సంబంధించిన రెండో విడత జిల్లా విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాన్ని జెసి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ రాము నాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, విపత్తుల ప్రభావాన్ని పూర్తిస్థాయిలో తగ్గించేందుకు శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమన్నారు. ముఖ్యంగా రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వరదల వల్ల ప్రజలకు, పంటలకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కుందూ నది నుంచి పాలేరు, మద్దిలేరు వాగుల ద్వారా వరద నీరు కాలనీలు మరియు గ్రామాల్లోకి ప్రవేశించకుండా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద బండ్లు, రక్షణ గట్లు బలోపేతం చేయాలని ఆదేశించారు. మహానంది మండలంలో పాలేరు వాగు వరదల కారణంగా సుమారు ఐదు ఎకరాల మేర పంట నష్టం సంభవిస్తున్న నేపథ్యంలో, కల్వర్టుల ఎత్తును పెంచి పొలాల్లోకి నీరు చేరకుండా తగిన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే బనగానపల్లె మండలంలో లో- లెవల్ బ్రిడ్జిల వద్ద వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆత్మకూరు మండలంలోని నిప్పులవాగు, కొత్తపల్లి మండలంలోని ఎద్దులపల్లి వాగు, భవనాశి వాగుల పరివాహక ప్రాంతాల్లో అధిక వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో కూడా విపత్తు నిర్వహణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరికీ న్యాయం, ప్రతి ఇంటికీ సంక్షేమం:

**-లిబూత్ స్థాయిలో సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలి**

**-ఓటరు జాబితా సవరణపై బీఎల్ఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**-కోట్ల రాఘవేంద్ర రెడ్డి**









పల్లె వెలుగు -డోన్ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అందించిన సుపరిపాలన, చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి సంక్షేమం కార్యక్రమ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోట్ల రాఘవేంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో గత రెండేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగవంతంగా అమలవుతున్నాయని కొనియాడారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలను, సాధించిన విజయాలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు.

'ప్రతి ఓటరికీ న్యాయం జరగాలి, ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందాలి. ఆ దిశగానే మన ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు.

ఇదే సమయంలో ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) ప్రక్రియపై బూత్ లెవెల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ ) పూర్తి అవగాహనతో పనిచేయాలని ఆయన కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. బూత్ స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వలసల రామకృష్ణ, రాఘవేంద్ర గౌడ్, శేషు ఫణి గౌడ్, మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, కాజా పీర్, సుదర్శన్,కుమ్మరిసుధాకర్, కొంగనపల్లి మధు,రామ్మోహన్,రఫీ, ప్రసాద్ రెడ్డి,ఎస్కె వలి, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆక్సుర్డ్ తనాన్ని నంద్యాల పోలీస్ పేరెంట్ గ్రౌండ్ కు కేటాయించే ప్రయత్నం చేస్తే అడ్డుకుంటాం ఎస్ డి పి ఐ నాయకులు.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో ముస్లింలకు చెందిన వాక్ఫ్ బోర్డు స్థలాన్ని నంద్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు కేటాయించే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోమని ఎస్ డి పి ఐ నాయకులు స్పష్టం చేశారు.

నంద్యాల జిల్లాప్రెసిడెంట్ మణిహారం హనీఫ్ మాట్లాడుతూ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ తన ఇష్టారాజ్యంగా, తన సొంత స్థలంలా వాక్ఫ్ భూములు మరియు రైతుల భూములను పంచడం తీవ్రంగా ఖండనీయమని వారు విమర్శించారు. వాక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందిన పవిత్రమైన ట్రస్ట్ ఆస్తులని, వాటిని చట్టబద్ధంగా సంరక్షించి అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్ మాట్లాడుతూ అధికారం ఉందనే అహంకారంతో వాక్ఫ్ భూములపై నిర్ణయాలు తీసుకోవడం అధికార దుర్వినియోగమేనని, ప్రజల హక్కులను కాలరాసే చర్యలను వెంటనే నిలిపివేయాలని ఎస్ డి పి ఐ నాయకులు హెచ్చరించారు.

జిల్లా కార్యదర్శి సుల్తాన్ ఈ విషయంలో మంత్రి గారు మరియు ప్రభుత్వం తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుండా ముందుకు వెళితే, ప్రజాస్వామ్య పద్ధతుల్లో భారీ ప్రజా ఉద్యమాలు చేపట్టి తీవ్రంగా వ్యతిరేకిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సమీఉల్లా ఖాన్ ,ఇస్మాయిల్ పాల్గొన్నారు..

# కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం

కోదాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కొమరబండ పరిధిలోని తేజ విద్యాలయంలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోదాడ రూరల్ ఎస్ఐ మరియు పోలీసు సిబ్బంది విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా విద్యార్థులతో కలిసి ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ కొమరబండ నుండి కోదాడ వైపు సుమారు ఒక కిలోమీటర్ మేర భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా నాశనమవుతాయో తెలియజేసేందుకు 'మరో లోకం' లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో తేజ విద్యాలయం యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు కోదాడ రూరల్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మొహర్రం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి: ఎస్సై నాగార్జున





పల్లె వెలుగు –?ప్యాపిలి మొహర్రం వేడుకలను శాంతియుతంగా, పరస్పర సామరస్య వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్యాపిలి ఎస్సై నాగార్జున కోరారు. బుధవారం మండల పరిధిలోని ఎన్.రంగాపురం, మెట్టుపల్లి, ఏనుగుమర్రి తదితర గ్రామాల్లో ఆయన పర్యటించి, గ్రామ పెద్దలు, మత పెద్దలు, యువతతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

?ఈ సందర్భంగా ఎస్సై నాగార్జున మాట్లాడుతూ.. పండుగ సందర్భంగా నిర్వహించే ఊరేగింపులు, మతపరమైన కార్యక్రమాల గురించి ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అధికారులు నిర్ణయించిన, అనుమతించిన మార్గాల్లోనే ఊరేగింపులు సాగాలని స్పష్టం చేశారు.

**?నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు:**

సోషల్ మీడియాలో మత విద్వేషాలు రేకెత్తించే వ్యాఖ్యలు, రెచ్చగొట్టే ప్రసంగాలు, అభ్యంతరకర పోస్టులు పెడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వేడుకల పేరుతో యువత ప్రమాదకర విన్యాసాలు చేయరాదని, అధిక శబ్దాలు వచ్చే సౌండ్ సిస్టమ్‌లను వినియోగించకూడదని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి అనుమానాస్పద ఘటనలు వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మైనర్ పిల్లలు సరదా కోసం ద్విచక్ర లేదా ఇతర వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని ఆయన స్పష్టం చేశారు.

?"మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే.. వాహన యజమానులు, వారి తల్లిదండ్రులపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయి. భారీ జరిమానాతో పాటు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంది. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు ఎవరూ వారికి వాహనాలు ఇవ్వకూడదు.

?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెయింటర్ల జీవితాలు, ప్రాణాలు గాల్లో దీపాలే

దొర్నిపాడు జూన్ 24 పల్లె వెలుగు న్యూస్ రెక్క ఆడితేకానీ డొక్కాడని ఎందరో పేద ప్రజలు ఉన్నారు అందులో కొందరు కూలీ పనులకు పోతారు, మరికొందరు వ్యవసాయ పనులకు,పరిశ్రమలలోపనిచేయడానికి పోయికుటుంబాలను పోషించుకుంటున్నారు, అయితే చాకరాజు వేముల గ్రామానికి చెందిననిరుద్యోగయువకులుతోట్ల రాజు,పీ,జీ,వరకుచదువుకొనిఏఉద్యోగంరాకభార్య పిల్లలను పోషించుకోవడానికి అదే గ్రామానికి చెందిన ఇంటర్, పదవ తరగతి చదువుకున్నపవన్ ,బాలాజీ మరికొందరు యువకులుకలిసి కుటుంబాలను పోషించుకోవడానికి గ్రామాలలో నూతనంగా నిర్మించుకున్న గృహాలకు రంగులు వేయడానికి పెయింటర్ పనులు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారు ,అయితే అందరి జీవన విధానాలు ఒకలా ఉంటే పెయింటర్ల జీవితాలు ప్రాణాలు, గాల్లో దీపాలల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఎత్తైన భవనాలకు రంగులు వేస్తూబతుకు బండి అనే సంసారం





జీవనాన్ని సాగిస్తున్నారు, ప్రభుత్వము పెయింటర్లకు గౌండాలకుప్రమాద బీమా ఏర్పాటు చేసింది, కానీ బీమా చేయించుకున్న వారిలో కొందరికే ప్రభుత్వ సహకారం అందింది, చాలామందికి ఈ పద్ధతి తెలియక కుటుంబయజమానులు ప్రమాదంలో మరణించడంతో వారి కుటుంబాలువీధినపడినసందర్భాలుఎన్నో కలవు, ప్రభుత్వం ఇలాంటి నిరుద్యోగయువకుల నుఆర్థికంగా ఆదుకోవడంతోపాటు వారి పనులకు అవసరమైన పనిముట్లు పరికరాలను అందిస్తే నిరుద్యోగ సమస్య కొంతమేరకు తీరుతుందని యువకులు అంటున్నారు, రాజు మాట్లాడుతూ పీజీ వరకు చదువుకొని పూర్తి చేయడానికి ఆర్థిక స్తోమత లేక భార్య పిల్లలను తల్లిదండ్రులను పోషించుకోవడానికి కొందరివద్ద పెయింటర్ పనినేర్చుకుని నేను నాతో పాటు మరికొందరి యువకులకు పనులు కల్పిస్తున్నానన్నారు, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాను అన్నారు,

# విద్యా దానాన్ని మించిన దానం లేదు.

**-విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ. -ప్రతి సంవత్సరం విద్యార్థులకు చేయూత**









**మహానంది, పల్లె వెలుగు** విద్య దానం అనేది మహాదానమని,అన్ని దానాల కన్నా విద్య దానం చరిత్రలో ప్రముఖ పాత్ర వహిస్తుందని మహానంది తహశీల్దార్ రమాదేవి, మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో వంద మంది విద్యార్థులకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు నల్లబోతుల మల్లికార్జున నోట్ బుక్స్, స్టేషనరీ పంపిణీ చేశారు.

వారు మాట్లాడుతూ.. చదువుతోనే సమాజంలో గొప్ప మార్పు సాధ్యమన్నారు. విద్యా దానం మహాదానమని అది ఎంతో గొప్పది అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద పిల్లలకు ఉపయోగపడే విధంగా పుస్తకాలు, స్టేషనరీ అందజేయడం అభినందనీయమని తెలిపారు. మండల జనసేన నాయకులు మారెడ్డి రామయ్య మాట్లాడుతూ.. జనసేన నాయకులు మల్లికార్జున విద్యార్థుల అవసరాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు.అన్ని దానాల్లో కెల్లా విద్యా దానం గొప్పదని విద్యార్థులందరూ బాగా చదువుకుని తల్లిదండ్రులకి, ఉపాధ్యాయులకు, ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. జనసేన నాయకులు నల్లబోతుల మల్లికార్జున మాట్లాడుతూ..పేద విద్యార్థిని,విద్యార్థులకు విద్యా దానం చేస్తూ బృహత్తరమైన కార్యక్రమాన్ని ఎంచుకొని ముందుకు వెళుతున్నారు.విద్యపై విద్యార్థుల యొక్క కృషి ఉంటే భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి మీరు కూడా మీకు తోచినంతగా పేద ప్రజలకు ఏదో ఒక రూపంలో సహాయం చేయాలని తెలిపారు.గత ఆరు సంవత్సరాలుగా జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు మల్లికార్జున నిర్వహిస్తున్నామన్నారు.ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతోందని, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల ను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలన్నారు. విద్యా కోసం ఎంత ఖర్చు అయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, ఊరికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.గ్రామంలో చదువుతున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు సేవ చేయాలని దృక్పదంతో అన్ని దానాల కన్నా విద్యాదానం గొప్పదని ఆ ఆలోచనతో నేను సహాయం చేస్తున్నానని భవిష్యత్తులో కూడా ఏ విద్యార్థిని,విద్యార్థులకు చదువు పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా పుస్తకాలు కొనలేని విద్యార్థులకు ఖచ్చితంగా నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు.నేటి యువత, విద్యార్థులు పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కష్టాల్లో ఉన్న వారికి జనసేనపార్టీ తరుపున అదుకుంటున్నారని తెలిపారు. సేవా భావంతో విద్యార్థులకు అండగా నిలుస్తున్న నల్లబోతుల మల్లికార్జునను ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రమణరెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మల్లికార్జున, జనసేన నాయకులు విజయ్ ప్రసాద్, శ్రీను, రాజు ,చిరంజీవి శ్రీనివాసులు,ఈశ్వర్ సింగ్, చక్రపాణి, వేణు గోపాల్, శివ నాగిరెడ్డి, దుర్గ, మహేంద్ర, రవి కుమార్, ప్రశాంత్, రాము, కామిని కిరణ్ కుమార్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ 2 కార్యదర్శులుగా ఉన్న 132 మందికి పదోన్నతి





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 24: గ్రేడ్ 2 కార్యదర్శులుగా పనిచేస్తున్న 132 మందికి గ్రేడ్ వన్ కార్యదర్శులుగా పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ ఉత్తర్వులు జారీ చేశారు. ఫోర్త్ జోన్ విభాగంలో ఉన్న కర్నూలు, కడప అనంతపురం,చిత్తూరు, జిల్లాలో పనిచేస్తున్న కార్యదర్శులకు పదోన్నతి లభించింది. విజయవాడలోని తాడేపల్లి లో బుధవారం రాత్రి కౌన్సిలింగ్ నిర్వహించి పదోన్నతి పొందిన కార్యదర్శులకు ఆయా జిల్లాలకు కేటాయించారు. బండి ఆత్మకూరు మండలంలో గ్రేడ్ 2 కార్యదర్శులుగా పనిచేస్తున్న ఇరువురు కార్యదర్శులు గ్రేడ్ వన్ కార్యదర్శులుగా పదోన్నతి పొందారు. బండి ఆత్మకూరు సచివాలయంలో పనిచేస్తున్న కార్యదర్శి అక్బర్ ను రోస్టర్ విధానంలో కడప జిల్లాకు కేటాయించారు. పార్నపల్లి సచివాలయంలో పనిచేస్తున్న కార్యదర్శి ఇర్ఫాన్ ను నంద్యాల జిల్లాకు కేటాయించారు.

# సంతే కూడ్లూరు గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న పశువుల ఆసుపత్రి భవనం

**-కొత్త భవనం నిర్మించండి ప్రజా సంఘాల డిమాండ్**





ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మండలం 2 పరిధిలోని సంతేకూళ్లూరు గ్రామంలో పశువుల ఆసుపత్రి పూర్తి శిథిలావస్థకు చేరిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉందని అక్కడ డ్యూటీ చేసే డాక్టర్లు మరియు అటెండర్లు భయంతో బిక్కు బిక్కు మంటూ డ్యూటీ చేయాల్సిన పరిస్థితి ఉందని తక్షణమే ప్రభుత్వం కొత్త భవనాన్ని నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు ఆ గ్రామంలో శిథిలావస్థకు చేరిన పశువుల ఆసుపత్రిని వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లింగన్న కెవిపిఎస్ నాయకులు పరమేష్ లతో కలిసి ఆయన పరిశీలించారు.

# కుటుంబానికి అండగా ఉంటా


**జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్**



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూన్ 23 ఎమ్మిగనూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు శేఖర్ ఎమ్మిగనూరు టౌన్ ఐదవ వార్డ్ శివన్న నగర్ లో మన కుర్ని చేనేత బండ ముని కుమారుడు హార్ట్ ఎటాక్ తో శివైక్యం పొందినాడు.వారి కుటుంబానికీ మీరు ధైర్యంగా ఉండాలి అని చెప్పి వారి కుటుంబానికీ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఏం జరిగిన ఎమ్మిగనూరు లో చేనేతలకు అండగా మేము ఉంటాము అని జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ ధైర్యం చెప్పారా ఈ కార్యక్రమంలో అల్తాఫ్. ఐదవ వార్డ్ మాజీ కౌన్సిలర్ పి అమానుల్లా వార్డ్ అధ్యక్షులు .ఈరన్న. ప్రధాన కార్యదర్శి కే నాగూర్ భాష యూనిట్ ఇంచార్జ్ ఏ శ్రీనివాసులు సాదిక్ ఉస్మాన్ బాషా నాగరాజు శంకర్ నూతన్ ముని మధు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

మహానంది, పల్లె వెలుగు ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్యను



అందిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం గోపవరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల ప్రజా పరిషత్ పాఠశాలలను డీఈవో సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అందిస్తున్న ప్రతి సౌకర్యం వారికి సకాలంలో చేరేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, అభ్యాస ఫలితాల మెరుగుదలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. ఆయన వెంట మండల విద్యాశాఖ అధికారి రామసుబ్బయ్య పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన వాకపల్లి



పిఠాపురం, జూన్ 24(పల్లె వెలుగు పత్రిక): పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాశ్ పేర్కొన్నదేమనగా, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కేవలం రాష్ట్ర నాయకులు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రముఖ నాయకులు అని అన్నారు. దేశానికి వన్నె తెచ్చే నాయకత్వ లక్షణాలు ఆయనలో స్పష్టంగా కనిపిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల వైసీపీకి చెందిన కొంతమంది కాపు నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం తీవ్రంగా ఖండనీయమని అన్నారు. వ్యక్తిగతంగా లేదా రాజకీయంగా ఏ విధమైన లబ్ధి కోసం ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ రాజకీయంగా సాధిస్తున్న కీర్తి, ప్రతిష్టలను చూసి వారిని ఓర్వలేకపోవడం వల్లనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజారాజ్యం సమయంలో మాజీ ఎమ్మెల్యే వంగా గీత పిఠాపురం ప్రజలకి ఏమాత్రం ముఖ పరిచయం లేకపోయినా చిరంజీవి ముఖం చూసి ఆమెని పిఠాపురం ఎమ్మెల్యేగా విశ్వాసంతో ఎన్నుకున్న సందర్భాలను గుర్తు చేస్తూ, ఈ ప్రాంతంలో కాపులతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు ఇతర అన్ని వర్గాల ప్రజలు సమానంగా ఉన్నారని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గం మెగా ఫ్యామిలీకి కంచుకోటగా, పవన్ కళ్యాణ్ గారికి బలమైన స్థావరంగా నిలుస్తుందని పేర్కొన్నారు. గతంలో కురసాల కన్నబాబు గారు చేసిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఏ సెంటర్ జైలుకు వెళ్లి వైసిపి పార్టీలో జాయిన్ అయ్యారో తమ మాటలపై సమాధానం చెప్పాలని కోరారు. రాష్ట్రంలో సంక్షేమంపై మాట్లాడిన కన్నబాబు అభివృద్ధి గురించి మాట్లాడలేకపోయారు అని ఎద్దేవా చేశారు... ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పలు అభివృద్ధిని గూర్చి మాట్లాడకుండా వారు వ్యక్తిగత విమర్శలకు దిగడం బాధాకరమని తెలిపారు.

రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం మరియు దేశ సమగ్రత కోసం కట్టుబడి పనిచేస్తున్న పవన్ కళ్యాణ్ కి మద్దతు ఇవ్వాలని, కుల రాజకీయాలకు దూరంగా ఉండాలని మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ప్రజాసేవలో మంచితనం, మానవత్వం, నాయకత్వం ప్రదర్శించాలని సూచించారు.

# పదవి విరమణ వయసు 60 సంవత్సరాలు నుండి 62 కు



అనకాపల్లి, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం క్యాబినెట్ మీటింగ్ లో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు మేలు జరిగే విధంగా నిర్ణయాలు చేయడం వల్ల, ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, సొసైటీలు, షెడ్యూల్ తొమ్మిది పది సంవత్సరాల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల పదవి విరమణ వయసును 60 సంవత్సరాలు నుండి 62 కు సంవత్సరాలకు పెంచేందుకు మంత్రివర్గశీ ఆమోదం తెలిపిందని, 2004 సెప్టెంబర్ కు ముందు సెప్టెంబర్ కంటే ముందు జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు పొందిన వివిధ కారణాలతో కాంట్రిబ్యూటరీ పెన్షన్ అమల్లోకి వచ్చిన తర్వాత విధుల్లో చేరిన ఉద్యోగులకు పాత పెన్షన్ అమలకు తాజాగా మంత్రి వర్గం ఆమోదం తెలపడం వల్ల 11 వేల మంది ఉద్యోగులకు సిపిఎస్ నుండి ఓపిఎస్ కు లబ్ది పొందారని ఈ నిర్ణయం వల్ల ఉద్యోగ సంఘాల్లో ఆనందోత్సవాలు వెలుపడ్డాయని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు హర్షం వెలబుచ్చారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఏపీలో సి పి ఎస్ ను అమల్లోకి తేగా, ఆ తరువాత సుమారు 10715 మంది ఉద్యోగులను ఓ పి ఎస్ లో కి చేర్చి అర్హత ఉన్న జగన్ రెడ్డి పట్టించుకోకుండా వదిలేశారని, 2023లో మరోసారి కేంద్ర ప్రభుత్వం ఇదే అంశంపై స్పష్టత ఇచ్చిందని, అయినా జగన్ రెడ్డి పట్టించుకోలేదని, ఓ పి ఎస్ కి అర్హులైనప్పటికి సిపిఎస్ లో ఉన్న వేలాది మంది ఉద్యోగులను మానసిక శోభకు గురి చేశారని, నాడు జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని 2019 ఎన్నికల కు ముందు ఊరూరా తిరిగి ఇచ్చిన హామీ జగన్ రెడ్డి రద్దు చేయలేదు సరి కదా ఓపిఎస్ ను పట్టించుకోలేదని, నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి ఉద్యోగ సంఘాల పట్ల ఫ్రెండ్లీ ప్రభుత్వంగా, ఉద్యోగ సంఘాల తో ఉన్నారని, ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు దాచుకున్న సుమారు 30 వేల కోట్ల రూపాయలు జగన్ రెడ్డి దారి మళ్లించి, ఉద్యోగ సంఘాలకు ద్రోహం చేసి, వారిపై అక్రమ కేసులు బనాయించి, మద్యం షాపుల దగ్గర, డ్యూటీలు వేయించి వేధించారని, నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగ సంఘాలతో సమానమై వారు ఇబ్బందులు సమస్యలు సావధానంగా విని జగన్ రెడ్డి ప్రభుత్వంలో నష్టపోయిన విషయాలపై చర్యలు తీసుకొని వారి దాచుకున్న సొమ్ములో ఇప్పటివరకు 27 వేల కోట్ల రూపాయలు చెల్లించారని, నేడు ఉద్యోగ సంఘాలు పదవీ విరమణ వయసును పెంచి, 11,000 మంది సీపీఎస్ నుండి ఓ పి ఎస్ కి మార్చడం వల్ల ఉద్యోగ సంఘాల్లో వారి కుటుంబాల్లో హర్షాత్రేఖాలు వస్తున్నాయని, చంద్రబాబు పాలన అంటే విశ్వసనీయతకు మారుపేరని నాగ జగదీష్, బుద్ధ కాశీ విశ్వేశ్వర రావు, కాండ్రేగుల సత్యనారాయణ అన్నారు.

## పెట్ల సూర్యనారాయణ రాజును సన్మానించిన పొన్నాడ సతీష్



తాళ్లరేవు, జూన్ 24 (పల్లె వెలుగుదినపత్రిక) :- డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పొన్నాడ వెంకట సతీష్ కుమార్ బుధవారం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి పెట్ల సూర్యనారాయణ రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన పెట్ల సూర్యనారాయణ రాజు, క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలవాలని సూచించారు. విశ్రాంత వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులుగా పనిచేసిన ఆయన అనుభవం పార్టీకి, రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పెట్ల శాంతకుమారి పాల్గొన్నారు

## రాజకీయాలు చేతకాక కుల రాజకీయాలు చేస్తారా...?



జగ్గంపేట, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- రాజకీయ ప్రయోజనాల కోసం కాపు సామాజిక వర్గాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులపై జగ్గంపేట జనసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బుధవారం జగ్గంపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ జనసేన నాయకుడు, మండల అధ్యక్షుడు ఉలిసి అయిరాజ్, అఖండ భూమి ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ, వైఎస్సార్సీపీ నాయకుల అసత్య ఆరోపణలను ఖండించారు. జనసేన ఏ ఒక్క కులానికి, ప్రాంతానికి పరిమితమైన పార్టీ కాదని, ఇది జాతీయవాదాన్ని బలంగా వినిపించే పార్టీ అని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేసిన సవాల్‌పై స్పందిస్తూ, 2024 ఎన్నికల్లో ఓటమిని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మాజీ ఎంపీ వంగా గీత సంస్కారం గురించి మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని, గతంలో ప్రత్యర్థులపై అసభ్యకర వ్యాఖ్యలు చేసినప్పుడు ఆమె మౌనం వహించారని ఎద్దేవా చేశారు. తోట నరసింహంపై విమర్శలను తిప్పికొడుతూ, దేశంలో ఎవరైనా ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని, ఆ కనీస అవగాహన కూడా వైఎస్సార్సీపీ నాయకులకు లేకపోవడం సిగ్గుచేటని అన్నారు. వైఎస్సార్సీపీ పాలనలో కాపులకు జరిగిన అన్యాయాన్ని, రిజర్వేషన్లు, కార్పొరేషన్ నిధుల విషయంలో చేసిన మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, ప్యాక్స్ డైరెక్టర్ పాలిసెట్టి సతీష్, ఏఎంసీ డైరెక్టర్లు గవిని దుర్గాప్రసాద్, సింగలూరి రామ్ దీప్, పిడుగు జయ బాబు, మొగిలి గంగాధర్, సూరపురెడ్డి నరేష్, దారబల్ల సద్గురు మూర్తి, రామిరెడ్డి, ఉలిసి శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఎన్డీఏ పాలనతో రాష్ట్రం అభివృద్ధి దిశగా: బుచ్చయ్య చౌదరి



రాజమండ్రి, (పల్లె వెలుగు దినపత్రిక) :- జూన్ 24: రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు. మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో విద్యుత్ రంగం బలోపేతం అవుతుందని, టిడ్కో ఇళ్ల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## యోగాలో జాతీయ స్థాయి బంగారు పతకాలను సాధించిన వాతాడి రమణ, మంజునాథ

తాళ్లరేవు, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- కాకినాడ జిల్లా తాళ్లరేవు




మండలానికి చెందిన వాతాడి రమణ మంజునాథ యోగాలో జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించి కీర్తి గడించాడు. డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న మంజునాథ, మూడవ తరగతి నుంచే యోగాపై ఆసక్తితో శిక్షణ ప్రారంభించాడు. తన గురువు బోధి నాగరాజు వద్ద మెళకువలు నేర్చుకున్న మంజునాథ, జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీల్లో బంగారు పతకాలను కైవసం చేసుకున్నాడు. అనంతరం హరిద్వార్ లో నిర్వహించిన జాతీయ స్థాయి ఒలింపిక్ గేమ్స్ లో అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పతకాన్ని సాధించాడు. తన విజయానికి తల్లిదండ్రులు వాతాడి శ్రీను, వాతాడి భాగ్యలక్ష్మి అందించిన ప్రోత్సాహం, గురువు నాగరాజు శిక్షణ కారణమని మంజునాథ పేర్కొన్నాడు. అన్న బాటలోనే పయనిస్తున్న మంజునాథ తమ్ముడు వాతాడి యోగి విష్ణు రామ్ కళ్యాణ్ కూడా సత్తా చాటుతున్నాడు. ప్రస్తుతం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న యోగి విష్ణు రామ్ కళ్యాణ్, యోగాలో శిక్షణ పొంది జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయి పోటీల్లో బంగారు పతకాలను సాధించి అన్నకు తగ్గ తమ్ముడిగా పేరు తెచ్చుకున్నాడు. పట్టుదలతో సాధన చేస్తూ యోగా క్రీడలో అరుదైన ఘనత సాధించిన ఈ సోదరులను పలువురు అభినందించారు

## కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదు - వైఎస్ఆర్సిపి నేతలు



రాజమండ్రి, జూన్ 24 (పల్లె వెలుగుదినపత్రిక) :- కూటమి ప్రభుత్వం కాపులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కాపు నాయకులు, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు విమర్శించారు. బుధవారం రాజమండ్రిలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. విలువలు ఉంటే నానాజీ తన పదవికి రాజీనామా చేసి మళ్ళీ పోటీ చేయాలని సవాల్ విసిరారు. రాష్ట్రవ్యాప్తంగా కాపుల సమస్యలపై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో జరిగిన వెంకటాయపాలెం సమావేశం ప్రభుత్వాన్ని వణికించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదని మేడ గురుదత్త ప్రసాద్ ఆరోపించారు. డైవర్షన్ రాజకీయాలతో ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ, అక్రమ కేసులు, అరెస్టులతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి వ్యక్తిత్వాన్ని, రాజకీయ చరిత్రను విమర్శించే స్థాయి నానాజీకి లేదని అన్నారు. పవన్ కళ్యాణ్ భాష కూడా హుందాగా లేదని తప్పుబట్టారు. ఈ సమావేశంలో గిరజాల బాబు, అడపా శ్రీహరి, యజ్జవరపు మరిడయ్య, గుర్రం గౌతం, చవాకుల సుబ్రహ్మణ్యం, మజ్జి అప్పారావు, రొక్కం త్రినాథ్, దూలం ప్రసాదరావు, నల్లమిల్లి సత్తిరెడ్డి పాల్గొన్నారు

# జగ్గంపేటలో ఎస్ఆర్టి జ్యువెలర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- జగ్గంపేట గోకవరం రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్టి జ్యువెలర్స్ బుధవారం ఉదయం 7.30 గంటలకు ఘనంగా ప్రారంభమైంది. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాపును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత పొట్టి రాజేష్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట ప్రజలకు నాణ్యమైన బంగారు ఆభరణాలు అందుబాటు ధరల్లో లభించడం సంతోషకరమని పేర్కొన్నారు. సంస్థ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అధినేత పొట్టి రాజేష్ మాట్లాడుతూ మానేపల్లి బంగారాజు ఆశీస్సులతో ప్రారంభించిన ఈ సంస్థలో నాణ్యతకు పెద్దపీట వేస్తామని, వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జీనుమణి బాబు, అన్నవరం దేవస్థానం రిటైర్డ్ పిఆర్ఓ తులా రాము, టౌన్ టిడిపి అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, మండపాక అప్పన్న దొర, పీలా మహేష్, నలమాటి ఆనంద్, చెలికాని హరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# రాజమండ్రిలో అట్టహాసంగా మారుతి సుజుకి విక్టోరిస్ ఆవిష్కరణ



రాజమహేంద్రవరం, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- స్థానిక ఎస్పీ మోటార్స్ షోరూమ్‌లో మారుతి సుజుకి అరేనా విభాగం నుంచి రూపొందించిన విక్టోరిస్ కారు ఆవిష్కరణ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఎస్బి మోటార్స్ అధినేత మట్టపల్లి రామ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి, నూతన విక్టోరిస్ కారును ఆవిష్కరించి సేల్స్ ప్రారంభించారు. అంతకుముందు ఎస్బి మోటార్స్ జనరల్ మేనేజర్ మద్దుల శ్రీరామ్ గుప్తా ఆయనకు స్వాగతం పలికారు. కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విక్టోరిస్ కారు అత్యాధునిక సాంకేతికతతో, భద్రతా ప్రమాణాలతో రూపొందడం అభినందనీయమన్నారు. ఇది మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో అనువైన వాహనమని ఆయన పేర్కొన్నారు. మట్టపల్లి రామ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల ఆదరణతో ఈ కారు రికార్డు స్థాయిలో అమ్ముడవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు పొందిన ఈ వాహనం బుకింగ్స్ ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎం సేనాపతి ప్రదీప్, సేల్స్ మేనేజర్ ఇంద్రనీల్ చటర్జీ, సిబ్బంది, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

# యానంలో వీధి కుక్కల స్వైరవిహారం, తీవ్ర ఆందోళనలో స్థానికులు

యానం, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- యానం పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు తీవ్రరూపం దాల్చుతోంది. పట్టణంలోని ప్రధాన రహదారులు, పాఠశాలలు, మార్కెట్



ప్రాంతాలు మరియు నివాసిత కాలనీల్లో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు మరియు మహిళలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గత కొన్ని నెలలుగా వీటి సంఖ్య గణనీయంగా పెరగడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, రాత్రి వేళల్లో కుక్కలు వెంటాడటంతో ప్రజలు బయటకు రావడానికే జంకుతున్నారు. పట్టణంలో చెత్త నిర్వహణ సక్రమంగా లేకపోవడం, హోటల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల కుక్కల సంచారం అధికమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. జంతు సంక్షేమ నిబంధనలకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ కార్యక్రమాలను తక్షణమే చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రజల భద్రత, ఆరోగ్యం దృష్ట్యా యానం మున్సిపల్ అధికారులు యుద్ధ ప్రాతిపదికన స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని యానం వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు

# కాట్రేనికోనలో అక్రమ రొయ్యల చెరువుల తవ్వకంపై రైతులు ఫిర్యాదు

కాట్రేనికోన, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) :- కాట్రేనికోన గ్రామంలో సర్వే నెంబర్లు 407,



408 లలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ రొయ్యల చెరువుల తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ స్థానిక రైతులు బుధవారం తాసిల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ తవ్వకాల వల్ల సుమారు 350 ఎకరాల సాగు భూమి ప్రమాదంలో పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. చెరువుల తవ్వకం వల్ల ఇరువైపులా ఉన్న పంట బోదెలు దెబ్బతినడమే కాకుండా, మురికి నీరు నిలిచిపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. ఎన్. కొత్తపల్లి పంటకాలువ ఈ అక్రమ తవ్వకాల వల్ల తీవ్రంగా కలుషితమై, తమ జీవనాధారమైన కొబ్బరి తోటలు నిర్వీర్యమయ్యే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. భూగర్భ జలాలు ఉప్పునీరుగా మారి భవిష్యత్తులో సాగునీరు మరియు తాగునీటి ఎద్దడి ఏర్పడుతుందని వారు భయాందోళన చెందుతున్నారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని, అధికారులు తక్షణమే స్పందించి అక్రమ తవ్వకాలను నిలిపివేయాలని మరియు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతాంగం డిమాండ్ చేసింది

# నవ దంపతులకు ఆశీస్సులు అందించిన మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్

ఎచ్చెర్ల నియోజకవర్గం / జి.సిగడాం జూన్ 24(పల్లె వెలుగు దినపత్రిక): ఎచ్చెర్ల నియోజకవర్గం



జి.సిగడాం మండల ఆబోతులపేట గ్రామానికి చెందినది అబోతుల పెద్ద విశ్వేశ్వరరావు, సరస్వతి దంపతుల కుమారుడు శ్రీనివాసరావు వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి ఎచ్చెర్ల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మరియు పార్టీ సమన్వయకర్త గొర్లె కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివాహ వేదిక వద్దకు చేరుకున్న గొర్లె కిరణ్ కుమార్, నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి సంసార జీవితం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిరణ్ కుమార్ మాట్లాడుతూ,సందర్భం ఏదయినా, ప్రజలతో మమేకం అవ్వడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుంది. ఆబోతుల కుటుంబంతో నాకు ఎప్పటి నుంచో మంచి అనుబంధం ఉంది. వారి ఇంటి వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో తాను భాగస్వామిని అవుతానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవలో ముందుంటానని ఆయన పునరుద్ఘాటించారు, వివాహ బంధం కుటుంబ వ్యవస్థకు పునాది అని, పెద్దల ఆశీస్సులు నవ దంపతులకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని అన్నారు. విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులను పలకరించి, వారిని గూర్చి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముఖ్యంగా మండల పార్టీ అధ్యక్షులు గొర్లె శ్రీనివాసరావు, డోల వెంకట రమణ, మాజీ సర్పంచ్ చిత్రి మోహన్ రావు తదితరులు పాల్గొని, నూతన వధూవరులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకకు గ్రామస్తులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై, నవ దంపతులను ఆశీర్వదించారు. విశ్వేశ్వరరావు కుటుంబ సభ్యులు తమ ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ కు, ఇతర అతిథులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొడ్డలి పార్టీ' ప్రమాదం పై అప్రమత్తం కావాలి ! ఎమ్మెల్యే పల్లా

విశాఖపట్నం,జూన్ 24(పల్లె వెలుగు దినపత్రిక):




రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని గొడ్డలి పార్టీ (వైసీపీ) అనుసరిస్తున్న విధానాలపై కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, ఆ పార్టీ రాష్ట్రానికి పెను ప్రమాదమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు. గాజువాకలోని పార్టీ కార్యాలయంలో జరిగిన ఎస్.ఐ.ఆర్ (ఓటర్ల జాబితా సవరణ) పై జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఓటరు నమోదులో చురుగ్గా పాల్గొనండి: ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ఆయుధమని, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లతో పాటు మన పార్టీ ఏజెంట్లు కూడా బాధ్యతగా వ్యవహరించాలని పల్లా కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం పార్టీలకు అతీతంగా పారదర్శకంగా జరగాలని, ప్రజలందరూ ఈ ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమాన్ని, ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ నేపథ్యంలో మరో పది రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గాజువాక టిడిపి ఇన్చార్జ్ ప్రసాదుల శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్లు బోండా జగన్, రౌతు శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, ముల్లి ముత్యాల నాయుడు, రాజాన రామారావు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాష్ట్ర డైరెక్టర్లు విల్లా రామమోహన్ కుమార్, ముల్లి పెంటిరాజు, పులి వెంకటరమణారెడ్డి, కాకి స్వరూప రెడ్డి, సాలాపు రామారావుతో పాటు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి భవాని, తెలుగు యువత అధ్యక్షులు మానాపురం గణపతి, బీసీ సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్, ఎస్సీ సెల్ నాయకులు వంగలపూడి అప్పలరాజు, మరియు క్లస్టర్, యూనిట్, పోలింగ్ బూత్ స్థాయి ఇన్చార్జులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పామూరు కొత్తచెరువు పట్టాదారు భూముల రైతుల ఆందోళన

కనిగిరి, జూన్ 24(పల్లె వెలుగు దినపత్రిక): కనిగిరి



నియోజకవర్గం పామూరు కొత్తచెరువు సర్వేనెంబర్ 398 /4 లో 37 ఎకరాల 26 సెంట్లు భూమి వెబ్ ల్యాండ్ లో నమోదు అయి ఉన్నది. ఎఫ్ ఎల్ ఆర్ ప్రకారం సర్వేనెంబర్ 398 ని 398/1,398/2,398/3 గా నమోదు అయి ఉన్నది. ఎఫ్ఎంబిలో 2 సబ్ డివిజన్లు అయి ఉన్నది. 398/1 లో 32 ఎకరాల 52 సెంట్లు సెటిల్మెంట్ భూమి రైతులు తమ పూర్వీకుల నుండి కలిగి ఉండి శిస్తులు కూడా కట్టియున్నారు. మధ్యలో కొంతమంది రిజిస్టర్ ద్వారా అమ్మకాలు జరిగి ఉన్నవి. 398/2 లో 3 ఎకరాల12 సెంట్లుగా నమోదు అయి ఉన్నది. ఇందులో 2 ఎకరాల 50 సెంట్లు భజంత్రీల సర్వీసు ఇనాంగా 67 సెంట్లు గ్రామ పెద్దకాపు పేరం రఘునాథరెడ్డి పేరున వెబ్ ల్యాండ్ లో నమోదు అయి ఉన్నది. 398/3 లో చిమటా శంకరయ్య వారసత్వంగా చిమటా వేదవతి తనకు గల 10 ఎకరాల 80 సెంట్ల భూమిని రిజిస్టర్ ద్వారా అమ్మకం చేసి ఉన్నారు. 1 ఎకరా 70 సెంట్లు సిద్దవటం అప్పిరెడ్డి వారసులపేరున వెబ్ ల్యాండ్ లో నమోదు అయి పట్టాదారు పాసు పుస్తకాలు పొంది ఉన్నారు. అనేక పర్యాయాలు ఈ సెటిల్మెంట్ భూముల గురించి రెవెన్యూ అధికారులకు అర్జీలు ఇచ్చి ఉన్నారు. ప్రభుత్వం వారు సదరు 32 ఎకరాల 50 సెంట్లు భూమిని 22ఎ క్రింద నమోదు చేసి ఉన్నందున రైతులు వారి యొక్క భూములను క్రయవిక్రయాలు జరుపుకునేందుకు వీలు లేక ఆవేదన చెందుతున్నారు. ఈ పామూరు కొత్తచెరువు మొట్టమొదట పామూరు పంచాయతీ వారిచే నిర్మించబడింది. 2005 వ సంవత్సరములో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద పంచాయతీల అజమాయిషిలో ఉన్న చెరువులను స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఎంబిలో రైతులు యొక్క భూములను సబ్ డివిజన్ చేయలేదు. అది రెవెన్యూ వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. ఎఫ్ఎంబిలో సబ్ డివిజన్ కానందున పట్టాదారు రైతులు రెవిన్యూ వారికి ఎన్ని అర్జీలు ఇచ్చిన, ఎన్నిసార్లు విన్నవించినా రెవిన్యూ వారు స్పందించడం లేదని, పట్టాదారు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యకు రెవిన్యూ వారు తక్షణమే పరిష్కారం చూపించి పట్టాదారు రైతులకు న్యాయం చేయాలని రైతులు అభ్యర్థిస్తున్నారు.

# గంజాయి రవాణా కేసులో నిందితుడికి

## 10 ఏళ్ల కఠిన కారాగార శిక్ష ! లక్ష రూపాయల జరిమానా

అనకాపల్లి, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక): జిల్లాలో సంచలనం సృష్టించిన భారీ గంజాయి అక్రమ



రవాణా కేసులో నిందితుడికి న్యాయస్థానం పదేళ్ల కఠిన కారాగార శిక్షను ఖరారు చేస్తూ తీర్పునిచ్చింది. 2016లో కొత్తకోట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో, నేరం రుజువు కావడంతో నిందితుడికి జరిమానా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా కోర్టు జడ్జి శ్రీ ఎం.హరినారాయణ గారు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ వివరాలను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్ మీడియాకు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2016 సెప్టెంబర్ 26న కొత్తకోట పోలీసులు రావికమతం మండలం, దొండపూడి ఫారెస్ట్ చెక్ గేట్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వచ్చిన మహీంద్రా బొలెరో వాహనాన్ని (ఏపీ 31 టిజె 8202) అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, ఊక బస్తాల చాటున అక్రమంగా తరలిస్తున్న 610 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో వాహన డ్రైవర్ గంట్యాడ చిట్టిబాబును అదుపులోకి తీసుకోగా, విచారణలో విసంశెట్టి ముసిలినాయుడు ఏ పోతురాజునాయుడు, విసంశెట్టి త్రిమూర్తులు ఏ మూర్తి మరియు వాహన యజమాని అడపా సత్తిబాబుల ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ప్రధానంగా డ్రైవర్ చిట్టిబాబుపై అభియోగాలు మోపారు. న్యాయస్థానం విధించిన శిక్ష:ప్రాసెక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చీపురుపల్లి సూర్యనారాయణ గారు బలమైన సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించారు. వాదోప వాదనలు విన్న న్యాయమూర్తి, నేరం రుజువు కావడంతో నిందితుడు గంట్యాడ చిట్టిబాబుకు: ఎన్డీపీఎస్ యాక్ట్ సెక్షన్ 20(బి)(ii)(సి) రీ/వి 8(సి) ప్రకారం 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. జరిమానా: ?1,00,000 నగదు జరిమానా. ఒకవేళ జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా మరో 2 ఏళ్ల సాధారణ జైలు శిక్ష అనుభవించాలని తీర్పునిచ్చారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా ఉన్న మిగిలిన ముగ్గురు వ్యక్తులు (ఏ-1, ఏ-2, ఏ-3) ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన నాటి కొత్తకోట ఎస్సై డి.శేఖరం, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ చీపురుపల్లి సూర్యనారాయణ మరియు కోర్టు మానిటరింగ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. మాదకద్రవ్యాల రవాణాకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, అనకాపల్లిని గంజాయి రహిత జిల్లాగా మార్చడమే తమ ప్రధాన లక్ష్యమని ఎస్పీ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే కొణతాలకు వంశీరెడ్డి అభినందనలు



విశాఖపట్నం, జూన్ 24(పల్లె వెలుగు దినపత్రిక):గాజువాక జనసేన పార్టీ విశాఖ జిల్లా పరిశీలకులుగా నియమితులైన అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణకు మాజీ కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సమర్థవంతమైన నాయకత్వం చేయడంలో కొణతాలకు వేరెవరూ సాటిరారని వంశీరెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఆయన్ను పరిశీలకులుగా నియమించడం శుభపరిణామం అని అన్నారు. గతంలో ఎమ్మెల్యే,ఎంపీ,మంత్రిగా అనేక పదవులను అధిరోహించిన కొణతాల నాయకత్వంలో తామంతా కష్టపడి పనిచేయగలమన్న నమ్మకం ఉందని చెప్పారు. జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించి జిల్లాలో పార్టీకీ నూతనుత్సాహం తెచ్చేదుకు పని చేస్తామని ఈ సందర్భంగా కొణతాలకు వివరించారు

# ఆలమూరు జాబ్ మేళా లో 80 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు !




ఆలమూరు జూన్ 23 (పల్లె వెలుగు దినపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు కొత్తూరు సెంటర్‌లోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో బుధవారం నిర్వహించిన 'మెగా జాబ్ మేళా – 2026' కు కొత్తపేట టీడీపీ



యువనాయకులు బండారు సంజీవ్ హాజరయ్యారు. టాటా ఎలక్ట్రానిక్స్, ఫాక్స్ కాన్, టీవీఎస్, అపోలో ఫార్మసీ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్న ఈ మేళాలో తమ అద్భుత ప్రతిభ తో ఉద్యోగాలు సాధించిన 80 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. యువతకు ఇలాంటి ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారానే వారి కుటుంబాల్లో నిజమైన వెలుగులు నింపగలమని పేర్కొన్న ఆయన, రాబోయే రోజుల్లో కూడా మన ప్రాంత యువత నైపుణ్యాభివృద్ధికి మరియు మరిన్ని మెరుగైన ఉపాధి అవకాశాల కల్పనకు తనవంతు కృషి చేస్తానని.. యువతకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# అర్హత కలిగిన ప్రతి కార్యకర్తకు ఇల్లు స్థలాలు గృహాలు మంజూరు చేయాలని కార్యకర్తల ఆకాంక్ష



అనకాపల్లి, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక): సర్వసభ్య సమావేశం అనకాపల్లి పార్లమెంట్ కార్యాలయంలో ఈరోజు ఉదయం జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పాల్గొని పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రతి నియోజకవర్గంలో అర్హత కలిగిన కార్యకర్తలకు ఇల్లు స్థలాలు గృహాలు మంజూరు చేయాలని, తెలుగుదేశం పార్టీకి నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలకు న్యాయం చేయాలని జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ నారా లోకేష్ న్యాయం చేయమని, నిరంతరం గొడ్డలిపార్టీతో పోరాటం చేస్తున్న కార్యకర్తలను మన గుర్తించవలసిన అవసరం ఉందని దానికి జిల్లా నాయకులు జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని నాగ జగదీష్ అన్నారు.

# జిల్లా కలెక్టర్ ఏ.వో విజయ్ కుమార్ కి మెమోరాండం సమర్పించి న ఏఐటీయూసీ



అనకాపల్లి, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక) ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా ఈరోజు అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏ.వో విజయ్ కుమార్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది తదనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు మున్సిపల్ ఎంప్లాయిస్ గౌరవధ్యక్షులు కోన లక్ష్మణ, అధ్యక్ష కార్యదర్శి లు ఎర్రంశెట్టి అప్పలరాజు,కోన లక్ష్మణ మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, పెరుగుతున్న జనాభా ప్రకారం మునిసిపాలిటీ విస్తరణలో భాగంగా అదనంగా కార్మికులను నియమించి పని భారం తగ్గించాలి మున్సిపల్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కోరారు. అలాగే పిఆర్సి కమిటీ వేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. కనీస వేతనం 36,000 ఇవ్వాలని కార్మికులందరూ కూడా ఐ.ఎస్.ఐ కార్డులు ఇవ్వాలని కార్మికులందరికీ గ్రాడ్యుటి అమలు చేయాలని కోరారు. పైన సమస్యలు అధికారులు ప్రభుత్వం పరిష్కారం కాని పక్షాన జులై 7 ఛలో విజయవాడ భారీ ప్రదర్శన ధర్నా నిర్వహించచి స్తామని తెలిపారు.

# మార్కెట్ కమిటీల్లో ఈ-పర్మిట్ తప్పనిసరి ! డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ అధికారిణి విశాలాక్షి

ఆలమూరు, జూన్ 24 (పల్లె వెలుగు దినపత్రిక): వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో వ్యవసాయ,వాణిజ్య పంటల రవాణా కోసం జూలై నుంచి ఈ-పర్మిట్ విధానం అమలు కానున్నదని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిస్ట్రిక్ట్ అగ్రి ట్రేడ్ అండ్ మార్కెటింగ్ శాఖ అధికారిణి కె ఎస్వీ విశాలాక్షి తెలిపారు. మండలంలోని ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి వి పైడేశ్వరరావు, రామచంద్రపురం కార్యదర్శి పి వాసుదేవరావుల ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆన్లైన్ ఈ పర్మిట్ అవగాహన పై సదస్సు నిర్వహించారు. అనంతరం అధికారులు ఏ.ఎం.సి. పరిధిలో వ్యాపారము చేసుకొనుటకు గాను లైసెన్సు పొందిన ట్రేడర్స్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రేడర్స్ ప్రస్తుతం "మార్కెట్ రుసుము" ను నగదు రూపంలో కార్యాలయమలోను, చెక్ పోస్టు లోను చెల్లించి రసీదు తీసుకొని, వారి సరుకులను రవాణా




చేసుకోనేవారని, కానీ జూలై నుంచి ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు లైసెన్స్ ట్రేడర్స్ అందరూ వారి సరుకు రవాణా కొరకు వారి యొక్క యూజర్ ఐడి, పాస్వర్డ్ తో ఆన్లైన్ లో లాగిన్ అయ్యి,నమోదు చేసి మార్కెట్ రుసుము ను ఆన్ లైన్ లోనే చెల్లించి పర్మిట్ ను ఫోన్ మేసేజ్ ద్వారా సరుకును నిరభ్యంతరంగా రవాణా చేసుకోవచ్చునని తెలియజేసారు. జూలై 01 నుండి ఎట్టి పరిస్థితి లలోను నగదు రహిత చెల్లింపు విధానం ఇక పై అంతా ఆన్లైన్ పేమెంట్ మాత్రమే ఉంట్టుందన్నారు. ఈ సమావేశం లో ట్రేడర్స్ అందరి సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వైట్ల కనక దుర్గారావు తో పాటు మండల



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com